వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 07 డిసెంబర్ 2022

## సంక్షేమ పథకాలు హరిస్తున్న సీఎం జగన్

**టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి**



ఇదేంఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంపై ర్యాలీ చేస్తున్న టీడీపీ నాయకులు

పులివెందుల, డిసెంబరు 6, ప్రభాతవార్త :

రాష్ట్రంలో అర్హులైన వారికి సాకులు చూపుతూ సంక్షేమ పథకాలు అందకుండా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హరిస్తున్నారని ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రారెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డిలు అన్నారు. మంగళవారం వేముల మండలంలోని చాగలేరు గ్రామంలో 'ఇదే ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో టీడీపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో టీడీపీ నాయకులు పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షుడు మల్లేల లింగారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధిరెడ్డి, మండల ఇన్‌ఛార్జి బ్రహ్మయ్య, క్లస్టర్ ఇన్‌ఛార్జి భాస్కర్‌రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి



రాయచోటి టౌన్.డిసెంబర్ 06 ప్రభాతవార్త

రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ రెడ్డెయ్య రాజు గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. ఆయన ఇంట్లో ఉన్న సమయంలో ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబీకులు అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డి, ఎస్ఐలు నరసింహారెడ్డి, మహమ్మద్ రఫీలు ఆసుపత్రికి చేరకుని ఆయన మృతికి గల కారణాలు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక అమీర్ పీర్ దర్గా

### అమీర్‌పీర్ దర్గా ఉరుసు మహోత్సవాలను యంత్రాంగం సమన్వంతో నిర్వహించడం అభినందనీయం

### భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సదుపాయాలు ఏర్పాటు

### ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా





కడప, డిసెంబర్ 6 ప్రభాతవార్త :

అమీర్ పీర్ దర్గా ఉర్సు ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి.అంజద్ భాష అన్నారు. మంగళవారం స్థానిక నకాష్ ప్రాంతంలోని అమీర్ పీర్ దర్గాలో ఉర్సు మహోత్సవాల సూచికంగా ఉప ముఖ్యమంత్రి, ఎస్.బి. అంజద్ భాష చేతుల మీదుగా బెలూన్ ఎగురవేత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజద్ భాష తొలుత బెలూన్ ఎగురవేసి అమీర్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాల పై మాట్లాడుతూ ఉర్సు మహోత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ ఉరుసు మహోత్సవాలకు ఈ రాష్ట్ర ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా వేలాది మంది భక్తులు ఈ ఉరుసు మహోత్సవాలలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. ఇందుకు జిల్లా యంత్రాంగం కూడా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రభుత్వ పరంగా కూడా జిల్లా కలెక్టర్ వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ ఉత్సవాలకు వచ్చే ప్రతి భక్తుని కూడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ఉర్సు మహోత్సవాలకు సంబంధించి ఒక బృందాన్ని ఉరుసు మహోత్సవాలు విజయవంతం కావడానికి నియమించడం జరిగిందని జరిగిందని అన్నారు. ఆ బృందం ఉసుమోత్సవాలు విజయవంతం కావడానికి సాయి శక్తుల పనిచేయడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగానే రేపటినుండి గంధ మహోత్సవం ప్రారంభం కావడం జరుగుతుందని, అందుకు శుభసూచికంగా బెలూన్‌ను ఎగరవేయడం జరిగిందని అన్నారు. అలాగే ఎల్లుండి నుండి ఉరుసు మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం తరపు నుండి ఒక చాదర్ ను కూడా సమర్పించడం జరుగుతుందని చెప్పారు. ఇందులో తనతోపాటు జిల్లా కలెక్టర్, జిల్లా ప్రతినిధులు కూడా పాలుపంచుకోవడం జరుగుతుందని అన్నారు. ఉర్సు మహోత్సవాలకు వచ్చే భక్తులు ఎలాంటి భయ ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. భక్తులు ఉరుసు మహోత్సవాలకు విరివిగా పాల్గొనేందుకు ఆర్టీసీ బస్సుల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ గందోత్సవానికి, ఉరుసు, తహలీమ్, దర్గా గురువుల వారి మెరవని కూడా ఉంటుందని ఈ కార్యక్రమాలకు జిల్లా నలుమూలల నుండి ప్రజలందరూ కూడా పాల్గొని ఈ ఉసు మహోత్సవాలను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తో పాటు మత పెద్దలు, నాయకులు అహ్మద్ భాషా, సుభాన్ భాష, షేక్ మొహమ్మద్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

**పెద్దదర్గా అభివృద్ధికి ప్రభుత్వ సాయం అభినందనీయం ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా**

**ఉరుసు మహోత్సవాలకు పీఠాధిపతికి రూ. కోటి చెక్కు అందజేత**



సుప్రసిద్ధ అమీన్ పీర్ దర్గాలో మౌలిక వసతులు, అభివృద్ధి పనుల కోసం.. రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం అభినందనీయమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా ప్రశంసించారు. మంగళవారం కడప అమీన్ పీర్ దర్గా (పెద్దదర్గా) ఉరుసు మహోత్సవాలను పురస్కరించుకొని.. దర్గాలో అభివృద్ధి పనుకు, మౌలిక వసతుల కల్పన కోసం.. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కోటి రూపాయల చెక్కును.. ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా చేతుల మీదుగా దర్గా పీఠాధిపతులు హజరత్ ఖ్వాజా సయ్యద్ షా ఆరీఫుల్లా హుసేనీ సాహెబ్ వారికి అందజేయడం జరిగింది. దర్గాను చెక్కును అందజేసిన వారిలో.. కడప నగర మేయర్ సురేష్ బాబు, జేసీ సాయికాంత్ వర్మ, నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్ తదితరులు ఉన్నారు. అనంతరం వారు.. ప్రధాన దర్గాలోని పీరుల్లా మాలిక్ జీవ సమాధి వద్ద గుడ్డ చద్దార్, పూలమాల, అత్తరు సమర్పించగా పీఠాధిపతులు ఫాతెహా నిర్వహించి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా మాట్లాడుతూ.. అమీన్ పీర్ దర్గాలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనుల నిమిత్తం.. రాష్ట్ర ప్రభుత్వం రూ. 2.32 కోట్ల ఆర్థిక నిధులను మంజూరు చేసిన విషయం అందరికీ విదితమే.. అని, అందులో ఇదివరకే మొదటి విడతగా రూ. 1.32 కోట్ల నిధులను విడుదల చేయడం జరిగిందని, ప్రస్తుతం మిగతా రూ. 1 కోటి మొత్తాన్ని చెక్కు రూపంలో దర్గాలో సమర్పించడమైనదన్నారు. ఉరుసు మహోత్సవాల సమయంలో.. రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు అందడం శుభపరిణామం అన్నారు. అందుకుగాను.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మైనారిటీ సంక్షేమ శాఖ నుండి, దర్గా కమిటీ తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో.. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఖాదర్ బాషా, హజ్ కమిటీ ఛైర్మన్ గౌస్ లాజమ్, శిక్షణ కలెక్టర్ రాహుల్ మీనా, దర్గా మేనేజర్ ఎస్ఎండీ అలీఖాన్, ముజావర్ అమీర్, ఉరుసు కో-ఆర్డినేటర్ కుతుబుద్దీన్, స్థానిక కార్పొరేటర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**ఎక్సైజ్‌శాఖ మంత్రి నారాయణస్వామి**



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి నారాయణస్వామి

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 6 ప్రభాతవార్త

దేశంలోని పేద ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మాత్యులు, ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. మంగళవారం రైల్వేకోడూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద 66వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలోని దళిత బడుగు బలహీనవర్గాల పీడిత జనాంగానికి ఆశాజ్యోతిగా ఎన్నో సేవలను అందించిన మహాణీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. 75 సంవత్సరాలు స్వాతంత్ర్యం వచ్చిన పుటి నుండి ఎంతోమందికి చక్కటి మార్గాలను అందజేసిన మహాణీయుడని ఆయనను స్ఫూర్తిగా పేద బడుగు బలహీన వర్గాల వారు ఆయన ఆశయాలను ఎంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఆయన జన్మదినాన్ని, వర్ధంతిని అత్యంత వైభవంగా భారత ప్రభుత్వాలు, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. పేద ప్రజలు నిమ్మజాతి వర్గీయులకు రిజర్వేషన్లు చూపించి వారి ఆశయాలకు అనుగుణంగా అంబేద్కర్ రాజ్యాంగం నిలుస్తున్నదని, ఎన్నో కోట్లాదిమంది ప్రజలకు ఈయన ఆరాధ్యదైవమని అన్నారు. ప్రతినిత్యం బడుగు బలహీనవర్గాలు ఆయనను కలియుగదైవంగా భావించవచ్చునని ఆయన అన్నారు.

**నారా చంద్రబాబునాయుడు మీ రాజకీయ భవిష్యత్తు ముగిసినట్లే**

45 సంవత్సరాల చరిత్ర కలిగిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిన్ను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ఈ దఫా చివరి ఎన్నికలతో మీ రాజకీయ జీవితం ముగిసినట్లేనని ఎక్సైజ్‌శాఖ మంత్రి నారాయణస్వామి అన్నారు. కడపకు ఒక ప్రత్యేక కార్యక్రమానికి వెళుతూ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన విలేకరులతో ముచ్చటించారు. దేశ చరిత్రలో తమ నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పేదల ఆరాధ్యుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తిరుగులేదని ఇక అన్నివర్గాలవారు వైసిపికే మద్దతు పలుకుతున్నారని అన్నారు. విద్య, వైద్య రంగాలకు అత్యధికంగా నిధులు వెచ్చించి ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మారుస్తున్న ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బిసిలకు తన మామకు వెన్నుపోటు పొడిచినట్లు పొడిచారని, ఇక బిసిలకు ఆయన చేసింది శూన్యమని అన్నారు. భవిష్యత్తులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు చివరి ఎన్నికల మజిలి అని ఆయన చిరునవ్వుతో సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కొప్పల శంకరయ్య, సురేష్, సిహెచ్ రమేష్, ముజీబ్, దామర్ల సిద్దయ్య, తిప్పన దుర్గయ్య, పురుషోత్తం, నారాయణమ్మ, చందు, వినోద్‌కన్నా, రఘు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపనతోనే జిల్లా సర్వోత్తముఖాభివృద్ధి

**-నూతన పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలి -జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్**



రాయచోటి.డిసెంబర్ 06 ప్రభాతవార్త

పరిశ్రమ స్థాపనతో జిల్లా సర్వతో ముఖాభివృద్ధి చందుతుందని జిల్లాలో నూతన పరిశ్రమలు స్థాపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ గిరీషా పిఎస్ సంబందిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ తమ చాంబర్ లో జిల్లా పరిశ్రమల ఎక్స్‌పోర్ట్ కమిటీ సమావేశం నిర్వహించారు. నూతన పరిశ్రమలు స్థాపించేందుక అనుమతులు సంబందించి ఇప్పటి వరకు 1408 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇందులో 1355 దరఖాస్తులను క్లియర్ చేయడం జరిగిందన్నారు. వైఎస్సార్ జగనన్న బడుగు వికాసం కింద 7 యూనిట్‌లకు పెట్టుబడి రాయితీకి సంబందించి రూ.1,39,83,331 మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 59 యూనిట్‌లకు గాను రూ.4,12,13,000 బ్యాంక్‌లు రుణం మంజూరుచేయడం జరిగింది. జిల్లాలో ఎంఎస్ఎం ఈ క్లస్టర్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ కింద కొత్తగా ఏర్పాటు చేయబోతున్న రెండు క్లస్టర్‌ల అభివృద్ధిని సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ప్లాప్సియా జిల్లా కోఆర్డినేటర్‌గా కె.మధుబాబును నియమించడాన్ని కమిటీ ఆమోదించింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జె.నాగరాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏపిఐఐసి జనరల్ మేనేజర్ శ్రీనివాస మూర్తి, డిపివో ధనలక్ష్మీ, జిల్లా ఉద్యానశాఖ అధికారి రవిచంద్ర, జిల్లా రవాణాశాఖాధికారి సీతారామిరెడ్డి, ఆర్టీసి జనరల్ మేనేజర్ జగదీష్, మున్సిపల్ కమీషనర్ రాంబాబు, వివిధ అసోషియేషన్‌ల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## త్వరతిగతిన గృహ నిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేయండి

### భవన నిర్మాణ పనుల్లోల పురోగతి సాధించాలి

### కలెక్టర్ విజయ్ రామరాజు





కడప, డిసెంబర్ 6 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు కార్యక్రమంలో భాగంగా గృహ నిర్మాణ పనులను లక్ష్యం మేరకు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ వి. విజయ రామరాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ, మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్,డి.ఆర్.ఓ గంగాధర్ గౌడ్, శిక్షణా కలెక్టర్ రాహుల్ మీనా, హౌసింగ్ పీడి కృష్ణయ్యలతో కలిసి జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతి, ప్రాధాన్యత భవన నిర్మాణాల పురోగతి, సర్వీసు రిక్వెస్టులు-పరిష్కారాలు తదితర అంశాలతో కూడిన ఎజెండాలపై మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వి.వి జయరామరాజు సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ ప్రధానంగా జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని.. ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోనిలే అవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. లే అవుట్ పూర్తయినవి, పూర్తి కానివీ, గ్రౌండింగ్ స్టార్ట్ అయినవి, మేస్త్రీలతో టై అప్, ఇసుక, ఐరన్, సిమెంట్ మొదలైన మెటీరియల్, ఫైనాన్స్ అసిస్టెన్స్ మొదలైన అన్ని రకాల సదుపాయాలను సమకూర్చి.. నిర్మాణ పనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్న గృహనిర్మాణాలలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పూర్తి అవగాహనతో లక్ష్యాలను అధికమించాలని అన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి కనిపించాలని, వెనకబడితే చర్యలు తప్పవని అన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి పునాది స్థాయికి తీసుకురావాలని అన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి బిబిఎల్ స్థాయిలో ఉండేలా చూడాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని పేర్కొన్నారు. గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో వారి లాగిన్ అయ్యేలాగా ప్రతిరోజు సమీక్ష చేయాలన్నారు. జగనన్న కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ పై క్షేత్ర స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని నివేదికను పంపాలన్నారు.

**బుధవారం జగనన్న భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వై ఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద ఈ బుధవారం పెండ్లిమర్రి మండలం ఎస్.రామాపురంలో జగనన్న భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ భూ హక్కు పత్రాల పంపిణీలో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలన్నారు. జిల్లాలో మిగతా మండలాలలో ఆర్డీవోలు, ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని జగనన్న భూ హక్కు పత్రాలు పంపిణీ చేయాలన్నారు.జిల్లాలో రానున్న సైక్లోన్ పై రైతులను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, హౌసింగ్, అనుబంధ శాఖల అధికారులైన నియోజకవర్గ, మండల ప్రత్యేకధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహాశీల్దార్లు, ఎంపిడీవోలు, అధికారులు తదితరులు హాజరయ్యారు.

## పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి



కడప క్రైం, డిసెంబరు 6, ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. డా.బీఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విధుల్లో పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌డీఎస్పీ రమణయ్య, ఆర్ఐలు శ్రీనివాసులు, మహబూబ్ బాషా, జార్జ్, వీరేష్, సోమశేఖర్ నాయక్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజా ప్రభాకర్, ఆర్ఎస్సైలు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, డీఎస్పీ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భారతదేశానికి మహోన్నత వ్యక్తి డా.బిఆర్ అంబేద్కర్

**-జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు**



రాయచోటి.డిసెంబర్ 06 ప్రభాతవార్త

భారతదేశానికి మహోన్నత వ్యక్తి డా.బిఆర్ అంబేద్కర్ అని అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు కొనియాడారు. మంగళవారం పోలీస్ కార్యాలయంలో డా.బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సామాన్యా కుటుంబంలో పుట్టి స్వయం కృషితో మహోన్నత వ్యక్తిత్వంతో రాజ్యాంగ నిర్మాతగా భారత రత్నమై వెలుగొందారని హర్షవర్ధన్‌రాజు అన్నారు. భారతదేశానికి ఆయన అమూల్యమైన రాజ్యాంగాన్ని ఇచ్చి చిరస్థాయిగా ఆయన పేరు నిలిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ డా.రాజ్‌కమల్, రాయచోటి డిఎస్పీ శ్రీధర్, ఎఆర్ డి ఎస్పీ క్రిష్ణమోహన్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనలో సీఎం వైఎస్.జగన్



కడప కార్పొరేషన్, డిసెంబరు 6, ప్రభాతవార్త:

జాతిని ఒకే తాటిపై నడిపించిన మహానుభావుడు డా.బీఆర్ అంబేద్కర్ అని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజాద్‌బాషా, ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, కడప మేయర్ కె.సురేష్‌బాబు, ఏపీ ఫైబర్ ఛైర్మన్ గౌతంరెడ్డిలు కొనియాడారు. వైసీపీ కడప నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చైతన్య ఆధ్వర్యంలో మంగళవారం కడప ఆర్టీసీ బస్టాండు ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహంతో పాటు కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా.బీఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనను సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి కొనసాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఛైర్మన్లు పులి సునీల్‌కుమార్, కరీముల్లా, నాయకులు వేణుగోపాల్, వినోద్‌కుమార్, చైతన్య, త్యాగరాజు, బండి ప్రసాద్, జాషువా, లక్ష్మీ నారాయణ, శాంసన్, కనువు మనోజ్, చెన్నయ్య, నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అన్ని విధాల నాశనం చేశారు.

**-బీసి సబ్‌ప్లాంట్ నిధులు మళ్లించి అన్యాయం చేశారు -ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి**



రాయచోటి.డిసెంబర్ 06 ప్రభాతవార్త

రాష్ట్రాన్ని పాలిస్తున్న వైకాపా ప్రభుత్వం అభివృద్ధిని మరచి మితిమీరిన అప్పులు చేసి రాష్ట్రాన్ని అన్ని విధాల నాశనం చేసిందని రాయచోటి నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. రాయచోటి పట్టణం కొత్తపల్లిలో 7వ వార్డులో టీడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఇంటింటికి తిరిగి స్వయంగా తెలుసుకునేందుకు తెలుగుదేశం పార్టీ ఇదేం ఖర్మ మన రాస్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రజా స్వామ్యానికి దేవాలయం లాంటి అసెంబ్లీలో అధికార పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, బూతులు మాట్లాడుతుంటే రాష్ట్ర ప్రజలు సిగ్గుతో తలదించుకుని ఇదే ఖర్మ మన రాష్ట్రానికి అని మాట్లాడుకుంటున్నారన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కరించేందుకు తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష, మెహతాజ్ బేగం, పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలి, రూరల్ అధ్యక్షులు మురికినాటి సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

## బీసీలకు వైసిపి ప్రభుత్వం తీరని ద్రోహం

**-పేరుకు మాత్రం బీసి కార్పొరేషన్‌లు ఏర్పాటు -బీసి కార్పొరేషన్‌లో నిధులు, కుర్చీలు లేవు**

**బిసిలకు అండంగా ఉంటానని అన్ని రకాలుగా మోసం**

**పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి,**



కడప కార్పొరేషన్, డిసెంబరు 6, ప్రభాతవార్త:

బిసిల బడుగు బహీనవర్గాల కోసం నందమూరి తారకరామారావు నినాదంతో తీసుకొని వస్తే ఇవాళ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అన్ని విధాలుగా బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నారు. పేరుకే బిసి కార్పొరేషన్లు ఏరా ్పటు చేసిందని వారికి కార్యాలయాలు లేవు, కుర్చిలు కూడా దిక్కులేదని బిసిలను అన్ని రకాలుగా మోసం చేస్తున్నదని విమర్శించారు.వైసిపి ప్రభుత్వం బీసీలు చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ అంబేద్కర్ సర్కిల్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు నిరసన ర్యాలీ చేపట్టి జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పిస్తామన్నారు.

## యుద్ధప్రాతిపదికన పునరావాస గ్రామాలను తరలిస్తాం

**పరిహారం పంపిణీ చేస్తాం : జేసీ తమీం అన్సారియా**



ఓబులవారిపల్లె, డిసెంబరు 6, ప్రభాతవార్త:

ఏపీఎండీసీ గనుల విస్తరణ కోసం 3 గ్రామాలు తరలింపు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి గ్రామాల తరలింపులో జాప్యం లేకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించి గ్రామస్థులకు సంస్థ నుంచి రావాల్సిన పరిహారం త్వరితగతిన పంపిణీ చేస్తామని అన్నమయ్య జిల్లా జేసీ అన్నారు. మంగళవారం మంగంపేట హరిజన వాడ, అరుంధతీవాడ, అగ్రహారం గ్రామాలను ఆమె సందర్శించారు. గ్రామాల తరలింపు విషయంలో ఏపీఎండీసీ అధికారులతో సమావేశమై గ్రామస్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరించి గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం ఏపీఎండీసీ కార్యాలయంలో గ్రామస్థులతో సమావేశమై అన్ని విధాలా గ్రామస్థులకు సంస్థ సహాయ సహకారాలు అందించి ఎటు వంటి ఇబ్బందులు లేకుండా పరిహారం పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కోదండరామిరెడ్డి, తహసీల్దార్ పీర్‌మున్నీ, ఏపీఎండీసీ అధికారులు బెనర్జీ, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత 66వ వర్ధంతి

**జమ్మలమడుగు, డిసెంబరు 6, ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి జంగాల మునిస్వామి మాట్లాడుతూ రాజ్యాంగం అమలై 73 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ దళితులపైన అంటరానితనం దాడులు జరుగుతున్నాయన్నారు. ఏపీలో నేడు దాడులు, అత్యాచారాలు నిత్యకృత్యమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు పాపోడు, రాజశేఖర్, వెంకట సుబ్బయ్య, హరికృష్ణ, హుసేన్, ఓబులేసుఉప, నాగసుబ్బ రాయుడు, కళ్లట్ల పెద్దన్న, కన్నెలూరు బలరాం, గురుస్వామి పాల్గొన్నారు.

## రాజ్యాంగంలోని హక్కుల కోసం ఉద్యమిస్తాం

**– ఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కన్నెలూరు శంకర్**

**కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 6, ప్రభాతవార్త:**



బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి, భారతరత్న, ముద్దుబిడ్డ, భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా కడప నగరంలోని కొత్త బస్టాండు దగ్గర ఉన్న డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాయల సీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ఎస్‌వైఎఫ్), రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ఎస్‌వైఎఫ్), రాష్ట్ర కార్యదర్శి శంకర్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం విద్యార్థులను, యువకులను, నిరుద్యోగులను, మహిళలను చైతన్య పరిచి పని చేస్తామన్నారు. రాజ్యాంగం అమలు, రాజ్యాంగంలోని హక్కుల కోసం పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కడప నగర కార్యదర్శి శివ, నగర సహాయ కార్యదర్శి అజయ్, నాయకులు బాషా పాల్గొన్నారు.

## బీసీల ద్రోహి వైసీపీ

**కడప వైద్య విభాగం, డిసెంబరు 6, ప్రభాతవార్త:**



పుంగనూరులో బీసీ నేతపై దాడికి నిరసనగా పూలే విగ్రహానికి మంగళవారం టీడీపీ నేతలు పోతుగంటి పీర య్య, వికాస్ హరి, యాటగిరి రాంప్ర సాద్ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వెనకబడిన వర్గాల ఓట్లతో గద్దెనెక్కిన జగన్ పాలనలో వైసీపీ నేతలు బీసీలపై దాడులకు తెగ బడుతున్నా రన్నారు. పుంగనూరు లో బీసీ నాయకుడు రామచంద్రయ్య యాదవ్‌పై దాడులు హత్యా యత్నంకు పాల్పడిన పుంగనూరు పుడింగి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఏకంగా పాలెగాళ్లను చూపిస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో ఓడి పోతామని గ్రహించి వైసీపీ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తు న్నారన్నారు. 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఇంత వరకు పైసా నిధులు విడుదల చేయకుండా నిర్వీర్యం చేశారన్నారు. కార్యక్రమంలో 44వ డివిజన్ ఇన్‌ఛార్జి ఖాజాపీర్, 22వ డివిజన్ ఇన్‌ఛార్జి శీను పాల్గొన్నారు.

## మెళకువలు పాటిస్తే అధిక దిగుబడులు

**లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 6, ప్రభాతవార్త:**



మామిడి పూత దశలోనే మెళకువలు పాఇస్తే మంచి దిగుబడులు పొంద వచ్చని ఉద్యానవన శాఖాధికారి నాగమణి పేర్కొ న్నారు. మంగళవారం మద్ది రేవుల, కర్నూతల గ్రామాల్లో మామిడి రైతులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో నాగమణి మాట్లాడుతూ మామిడి పూత పిందె సమయంలో చేపట్టే సస్య రక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. పూత రావడానికి ఆడ పూల శాతం పెరగడానికి 13.0.45 (మల్టీ కె) 10 గ్రా లీటరు నీటికి సాల్యుబొరాన్ 2 గ్రా లీటరు నీటికి జింక్ సల్ఫేట్ 2 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. మామిడిలో పూమొగ్గ దశలో తేనె మంచు పురుగు, మసి తెగులు, పక్షి కన్ను తెగులు, బూడిద తెగులు ఆశించే అవకాశం ఉందని వీటి నివారణకు లామిడ సైహలోత్రిన్ 1 మి.లీ ఒక లీటరు నీటికి నీటిలో కరిగే సల్ఫర్ 2 గ్రా లీటరు నీటికి పిచికారి చేయాలని సూచించారు. పూత దశలో ఆశించే తేన మంచు పురుగు, బూడిద తెగులు, పక్షి కన్ను తెగులు నివారణకు ఇమిడక్లోప్రిడ్ 0.4 మి.లీ లీటరు నీటికి కంటాఫ్ 2 మి.లీ లీటరు నీటికి అజాడిరెక్టిన్ 2 మి.లీ లీటరు నీటికి పిచికారి చేయాలని రైతులకు తెలిపారు. రైతు భరోసా కేంద్ర సహాయకులు లావణ్య, కీర్తి, రైతులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రూపకర్త బీఆర్ అంబేద్కర్

**లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 6, ప్రభాతవార్త:**



రాజ్యాంగ రూపకర్త డా.బీఆర్ అంబే ద్కర్ అని జైభీమ్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెంచర్ల ఆంజనేయులు పేర్కొ న్నారు. అంబేద్కర్ 66వ వర్ధంతి సంద ర్భంగా మంగళవారం తహసీల్దార్ కార్యా లయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ పురోగతతి కోసం రాజ్యాంగ నిర్మాత గా నిలిచి దళితులకు న్యాయం చేసిన మహ నీయుడని కొనియాడారు. అంబేద్కర్ వల్ల దళితులు సమాజంలో మానవ త్వంతో బుకుతున్నారని ఇంకా కొన్ని ప్రాంతా ల్లో అగ్రవర్ణాల వారి ఆధిపత్యం కొనసాగుతూనే ఉందని దీనిని రూపుమార్చే వరకు దళితులు ఆర్థిక సామాజిక రంగాల్లో ఎదగాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెంద్రాయుడు, రామచంద్రయ్య, ముస్లిం మైనార్టీ సోదరులు, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంలో ముందంజ : ఎస్పి

**కడప క్రైం, డిసెంబరు 6, ప్రభాతవార్త:**



సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో ముందంజలో ఉన్న జిల్లా పోలీసు శాఖ మరో వినూత్నమైన సేవలకు శ్రీకారం చుట్టింది. ఇటీవల కాలంలో వివిధ కారణా లతో పలువురు తమ విలువైన ఫోన్లను పోగొట్టుకుంటున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ మిస్సింగ్ మొబైల్ ట్రాకింగ్ సిస్టం అనే వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు మంగళవారం ఆయన ప్రకటించారు. బాధితులు ముందుగా 9392941541 నెంబరకు వాట్సాప్ ద్వారా హాయ్ అనే మెసేజ్ పెట్టగానే వెబ్‌సైట్ లింక్ ప్రత్యక్ష మవుతుందని, వెంట నే అందులో ఉండే నమోదు ఫారంలో పోగొట్టుకున్న ఫోన్ వివరాలు, ఆధార్ కార్డు, ఐఎంఈఐ నెంబర్‌తో ఉన్న బిల్లు ప్రస్తుత కాంటాక్ట్ నెంబర్లను పీడీఎఫ్ రూపంలో అప్‌లోడ్ చేయాలని వివరించారు. తదుపరి ఒక అక్నాలెడ్జ్‌మెంట్ నెంబర్ వాట్సాప్ చేయబడుతుంది. దీని ద్వారా స్టేటస్ తెలుసు కోవచ్చని ఎస్పీ తెలిపారు. అప్‌లోడ్ వివరాలు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ప్రత్యేక టీంకు చేర తాయని, ప్రత్యేక పోలీసు బృందాలతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ తిరిగి బాధితులకు అందించేందుకు జిల్లా పోలీసు శాఖ చర్యలు చేపట్టిందని తెలిపారు.

## అభివృద్ధి దిశగా రాష్ట్రం

**కడప కార్పొరేషన్, డిసెంబరు 6, ప్రభాతవార్త:**



సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తు న్నారని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి అన్నారు. మంగళవారం కడప నగరం లోని సచివాలయాలను సందర్శించారు. సచివాలయ ఉద్యోగ వాలంటీర్లతో ముచ్చటించారు. అనంతరం నగరంలో పర్యటించారు. ఓటు ప్రాధాన్య తను గురించి గ్రాడ్యుయేట్లను వివరించారు. ఈనెల 9 లోపు ఓటు నమోదు చేసు కోవాలని కోరారు. కార్పొరేటర్లు, కోఆర్డినేటర్లు, నాయకులు, ప్రభుత్వ సంఘాల నాయకులు, ఇతర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి

**చిన్నమండెం.డిసెంబర్ 06 ప్రభాతవార్త**



అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి చిన్నమం డెం మండల శాఖ ఆధ్వర్యంలో అంబే ద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనం గా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి మండల అద్యక్షులు పందరయ్య, కార్యదర్శి రెడ్డి సుధాకర్ మాట్లాడుతూ సామాజిక అసమానతులును రూపు మాపేందుకు దేశానికి లౌకిక రాజ్యాంగాన్ని అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ అన్నారు. ఆయన ఆశయ లక్ష్య సాధన కోసం నిరంతరం పోరాడటమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. కార్య క్రమంలో డిహెచ్‌పిఎస్ నాయకులు వెంకటరమణ, రెడ్డి ప్రసాద్, సంజీవయ్య పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**వీరబల్లి.డిసెంబర్ 06 ప్రభాతవార్త**



మండలంలో డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా మంగళవారం నిర్వ హించారు. ఇందులో భాగంగా గుర్రప్ప గారిపల్లి క్రాస్ రోడ్డు కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులు తాటిగుట్ల శ్రీధర్‌రెడ్డి, గాలివీటి వీరనాగిరెడ్డి కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక తహశీల్దార్ తులశమ్మ, పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మండల దళిత సంఘం అద్యక్షుడు మద్దెల వెంకట రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బీసి నాయకులు జయరామ, సాంబశివయ్య, రమేష్, విఆర్‌డిఎస్ అద్యక్షుడు సురేంద్రరెడ్డి, దళిత సంఘం కమిటి సభ్యులు ఈశ్వరయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

**గాలివీడు.డిసెంబర్ 06 ప్రభాతవార్త**



లింగనిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరిత్యా నేరమని మండల వైద్యాధికారిని డా.రాధామాధవి తెలిపారు. మంగళవారం గాలివీడు మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాకార్య కర్తల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రవేట్ ఆసుపత్రులలో కొంతమంది డబ్బులకు ఆశపడి లింగనిర్ధారణ పరీక్షలు చేస్తున్నా రని, అది చట్టరిత్యానేరమని అన్నారు. అటువంటి వారిని ప్రోత్సహిం చడం కూడా నేరమే అవుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ప్రసవించడం సురక్షితమని అన్నారు. ఐదు సంవత్సరాల పిల్లలకు పోషక విలువలను కలిగిన ఆహారాన్ని తీసుకునేలా అవగాహన కల్పించాలని ఆశా కార్య కర్తలకు సూచించారు. కార్యక్రమంలో సిహెచ్‌వో సుబ్బలక్ష్మీదేవి, పిహెచ్ఎన్ షమీమ్ తార, ఆరోగ్య పర్యవేక్షకులకు కె.మహేశ్వర్‌రెడ్డి, రామతులసి, ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

## మూడు కార్లు ఢీ... ఇరువురి మహిళలకు తీవ్రగాయాలు

**రామాపురం.డిసెంబర్ 06 ప్రభాతవార్త**



కర్నూలు చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండల పరిధిలోని కర్ణపువాడ్లపల్లి సమీపంలో మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మూడు కార్లు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ఉన్న లీలావతి, అతురియాలకు తీవ్ర గాయాలైనట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పుంగనూరు నుంచి చాగలమర్రికి వెళ్తున్న ఏపి02బిబి8225 నంబర్ గల కారు రామాపురం మండల పరిధిలోని కర్ణపువాండ్లపల్లి సమీపంలోకి రాగానే కడప నుంచి రాయచోటి వైపు వెళ్తున్న ఏపి07ఏవి0900 నంబర్ గల కారు అతివేగంగా వస్తూ రామాపురం మండల పరిధిలోని కర్ణపువాండ్లపల్లి సమీపానికి రాగానే ముందు వెళ్లున్న లారీని ఓవర్‌టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న కారులను ఢీకొని మరల మరో కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న లీలావతి, అతురియాలకు తీవ్రగాయాలయ్యాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీస్‌లు గాయపడిన వారిని 108 సహాయంతో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

## ఆలయ విశిష్టత గొప్పది

**రామాపురం.డిసెంబర్ 06 ప్రభాతవార్త**



ఆలయ విశిష్టత గొప్పదని వైజాగ్ పీఠాధిపతి స్వరూపా శారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మ నరేంద్ర మహా సర్వది స్వామీజీ శిష్యుడు శ్రీ సత్యానంద సరస్వతి స్వామీజి అన్నారు. కడప అన్న మయ్య జిల్లా 40వ జాతీయ రహదారి పక్క గల సోమారాయని పేటలో కొలువుతీరిన అభయాస్త ఆంజనేయ స్వామి దేవస్థానంను మంగళవారం స్వామీజి దర్మ ప్రచార యాత్రలో భాగంగా సందర్శిం చారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు ప్రముఖ చక్కెరవ్యాధి వైద్య నిపుణులు వారణాసి ప్రతాప్‌రెడ్డి ఇండియన్ గ్యాస్ యజమాని సిపి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో స్వామీజి శిష్యగణానికి పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సదర్భంగా స్వామీజి ఆలయ పరిసరాలలోను ఆలయంలోని ఆంజనేయ స్వామి మూలవిరాట్ విగ్ర హాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో కడపకు చెందిన పలువురు ప్రముఖులు, గణేష్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచ వికలాంగుల 63వ సమావేశం

**రామాపురం.డిసెంబర్ 06 ప్రభాతవార్త**



ప్రపంచ వికలాంగుల 63వ వారో త్సవాల సందర్భంగా ఈ నెల 8వ తేదీన అన్నమయ్య జిల్లా మాసాపేట మార్కెట్ యార్డులో గురువారం వికాలాంగు లకు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నాయకులు వికలాంగుల సంక్షేమ శాఖ విఎస్ఎస్ రాష్ట్ర అద్యక్షులు వి.రంగారెడ్డి అన్నారు. మండలంలోని కసిరెడ్డి గారిపల్లి పంచాయతీ మేదరపల్లిలో మంగళ వారం ఆయన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 8వ తేదీ గురువారం రాయచోటి మాసాపేట మార్కెట్ యందు వికలాం గుల వారోత్సవాల సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి ప్రతి ఒక వికలాంగులు హాజరుకావాలని ఆయన తెలియజేశారు. సమావేశానికి సంబందిత అధికారులు హాజరవుతారన్నారు.తమ సమస్యలు ఉంటే సమావేశానికి వచ్చిన అధికారులకు చెప్పుకోవచ్చన్నారు. సమా వేశానికి వచ్చిన వికలాంగులందరికి అన్నదాన కార్యక్రమం, దుప్పట్లు పంపిణీ చేస్తారన్నారు.

## బీసి గర్జనకు తరలిన నాయకులు

**రామాపురం.డిసెంబర్ 06 ప్రభాతవార్త**

నేడు విజయవాడలో జరగబోవు బీసిల గర్జనకు మండలంలోని బీసి నాయకులు పెద్ద ఎత్తున మండల జడ్పిటిసి మానస వెంకటరమణ ఆద్వర్యంలో పెద్ద సంఖ్యలో ఆర్టీసి బస్సులో మంగళవారం రాత్రి బయలుదేరారు. బీసీలు మరింత అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతోఓ వారి సమస్యలను తెలుసుకొనేందుకు సంక్షేమ వెనుకబడిన కులాలే వెన్నుముక అనే నినాదంతో జయహో బీసి మహా సభ కార్యక్రమాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బుదవారం భారీ ఎత్తున నిర్వహి స్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి బీసి నాయకులు జెడ్పిటిసి మానస వెంకటరమణ, సర్పంచ్ రామాంజనేయులు, దామోదర్‌నాయుడు, రాష్ట్ర బీసి డైరెక్టర్ ఆంజనేయులు, గంగిరెడ్డి, సత్య, బీసి నాయకులు బయలుదేరి వెళ్లారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

**పెనగలూరు, డిసెంబరు 6 ప్రభాతవార్త**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మండలంలోని దళిత నాయకులతో పాటు యువత, నలుమూలల నుండి వచ్చిన విద్యావేత్తలు, మేధావులు గజమాలలతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించి జైభీమ్ నినాదాలు తెలిపారు. మండలంతో పాటు తదితర దళిత నాయకులు మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం, అలాగే బెస్తపల్లె కూడలిలో ఉన్న విగ్రహాలకు తనదైనశైలిలో దళితులతో పాటు మేధావులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు జయరామయ్య, శంక రయ్య, శివ, సిపిఎం మండల అధ్యక్షులు ఆదినారాయణ, కోనయ్య, గోపాల్, రామక్రిష్ణ, విద్యార్థులు, సుబ్బరామయ్య, విజయభాస్కర్, తదితర దళిత నాయ కులు పాల్గొన్నారు.

## బీసీలకు వైసిపి ప్రభుత్వం తీరని ద్రోహం

**-పేరుకు మాత్రం బీసి కార్పొరేషన్‌లు ఏర్పాటు**

**-బీసి కార్పొరేషన్‌లో నిధులు, కుర్చీలు లేవు**

**చిన్నమండెం.డిసెంబర్ 06 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బీసిలకు అండగా ఉంటామని చెప్పి అన్ని రకాలుగా మో సం చేస్తున్నారని మండల టీడిపి అధ్యక్షుడు నం సింహారెడ్డి దుయ్యపట్టారు. బీసిలు అంటే తెలు గుదేశం పార్టీ అని బీసీల గుండెచప్పుడు నుంచి పుట్టిందని అన్నారు. రాయచోటి నియోజకవర్గం టీడిపి ఇన్‌చార్జ్ రమేష్‌కుమార్‌రెడ్డి ఆదేశాలమేరకు మంగళవారం చిన్నమండెం మండల కేంద్రంలో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలు బడుగు బలహీన వర్గాల కోసం నందమూరి తారక రామారావు నినాదంతో తీసుకుని వస్తే ఇవాళ వైసిపి అన్ని విధాలుగా బీసిలకు తీరని అన్యాయం చేసో ్తందన్నారు. దీనిని నిరసిస్తూ చిన్నమండెం తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. బీసీల కోసం అన్ని 60 కార్పొరేషన్‌లు పెట్టి 60 మంది డైరెక్టర్‌లను నియమించావు. కాని ఏ ఒక్క డైరెక్టర్‌కు ఇప్పటి వరకు ఒక్క రూపా యి జీతం ఇవ్వలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మం డల అద్యక్షుడు నరసింహారెడ్డి, రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి అమర్‌నాధరెడ్డి, రాజంపేట పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బాసిత్ ఖాన్, తెలుగు రైతు సంఘం అద్యక్షుడు దేవగోపాలనాయుడు, మండల ఉపాద్యక్షుడు షహబుద్దీన్‌ఖాన్, గ్రామ అద్యక్షుడు సిరాజ్ అలీఖాన్, మండల కార్యదర్శి నాగ భూషణం, తెలుగుయువత అద్యక్షుడు తౌహీద్‌ఖాన్, దేవగుడిపల్లి మాజీ సర్పంచ్ మల్లిఖార్జున, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్**

**కడప వైద్య విభాగం, డిసెంబరు 6,**

**ప్రభాతవార్త:**



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా కడప నగరంలోని కొత్త బ స్టాండు దగ్గర ఉన్న డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.బీఆర్ అంబేద్కర్ 1891, ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ మౌ గ్రామంలో జన్మించారన్నారు. చిన్నప్పటి నుంచి కుల వ్యవస్థ ఆకృత్యాన్ని చూశారన్నారు. అంబేద్కర్‌కు స్కూలులో చేదు అనుభ వాలు అన్నారు. అందుకే ఆయన ఉన్నత చదువులు చదివి ఆశయ సాధన కోసం బడుగు బలహీన వర్గాల కోసం అలాగే రాజ్యాంగం అమలు రాజ్యాం గంలోని హక్కుల కోసం పోరాటాలని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ రసూల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయ కులు గంగాధర్, హజరతయ్య, మాపీరా, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి

**పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 6**

**ప్రభాతవార్త:**



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సర్కిల్‌లో మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించడం జరి గింది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 66వ వర్ధంతి సం దర్భంగా పోరుమామిళ్ళ పట్టణం నందు మానవ హక్కుల పరిరక్షణ, ప్రధాన కార్యదర్శి ముత్యాల ప్రసాద్‌రావుల ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి మాట్లాడుతూ ఈ దేశంలో ప్రజ లందరికీ రాజ్యాంగం రాసిన హక్కులను ప్రతి ఒక్కరికి చెందేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు గంగన్న, ఎర్ర ఓబయ్య, నాగ దసరి రాజశేఖర్, ఎల్. మల్లికార్జున, కె.బాబు, ముత్యాల చెనా ్నరాయుడు, నాయకులు ఉద్యోగ ఉపాధ్యాయ ప్రజా సంఘాల నాయకులు అందరూ పాల్గొని ఘనంగా నివాళ్లర్పించారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రధానోపాధ్యాయుడు మృతి

**పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 6ప్రభాతవార్త:**

ప్రకాశం జిల్లా కొమరోలు మండలం ఎర్రపల్లె గ్రామ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎస్‌బిఎస్ఆర్ఎం ఎయిడెడ్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న గుత్తి నారాయణరెడ్డి మృతి చెందారు. స్వగ్రామమైన కడప జిల్లా పోరుమామిళ్ళకు వెళ్లి స్కార్పియో వాహనంలో వస్తు ప్రైవేటు ట్రావెల్ ్స బస్సు, టిప్పర్ లారీ ఢీకొనడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, సన్నిహితులు తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఆవేదన చెందారు. ఇదే ప్రమాదంలో నారాయణరెడ్డి భార్యతో పాటు అతని తమ్ముడు శివారెడ్డి ఆయన భార్య వారి పిల్లలు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా మరో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి.

## ఆంజనేయస్వామికి విశేష పూజలు

**బద్వేలు అర్బన్, డిసెంబరు 06 ప్రభాతవార్త :**



ఉభయదాతలను ఆశీర్వదిస్తున్న ఆలయ అర్చకులు వీరేశాచార్యులు.

పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ అర్చకులు వీరేశాచార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి పంచామృతాభిషేకం, ఆకు పూజ, సింధూరం అర్చన కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక ఉభయదారులుగా జనతా హోటల్ అధినేత మిట్టా వెంకట సుబ్బారావు, సతీమణి వెంకట సుజాత, తుమ్మలపెంట సురేష్ బాబు, సతీమణి జయప్రదాదేవి, అదవి నరసింహ, సతీమణి లక్ష్మీ మమత, సూరు వెంకట సుబ్బారావు, సతీమణి ప్రసన్న కుటుంబ సభ్యులకు స్వామివారి సన్ని ధిలో వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు మరియు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## రాజంపేటలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**రాజంపేట అర్బన్, డిసెంబరు 6 ప్రభాతవార్త**

రాజంపేటలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ వర ్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహం వద్ద అంబేద్కర్ విగ్రహానికి జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, అన్నమాచార్య విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ దండు గోపి, కౌన్సిలర్ నవీన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర ్పించారు. స్థానిక మేడా భవన్‌లో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద పాతబస్టాండులో అంబేద్కర్ విగ్రహం వద్ద పలువురు నాయకులు, అధికారులు

## ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి

**బి. కొత్తకోట, డిసెంబర్ 6**

**ప్రభాతవార్త :**



స్థానిక జ్యోతి బస్టాండు నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి 66వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. భారతీయ అంబేద్కర్ సేన (బాస్) మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు ముఖ్య అతిధులుగా బి. కొత్తకోట తహసిల్దార్ ధనుంజయులు, ఎంఈఓ రెడ్డి శేఖర్, నగర పంచాయతీ జే.ఏ.ఓ రమాదేవి, ఆర్.ఐ బాలాజీ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు భారత రాజ్యాంగ అవశ్యకతను వివరించారు. అలాగే ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సచిన్, జిల్లా కార్యదర్శి సింగన్న, బాస్ మండల అధ్యక్షులు పలక వెంకటేష్, బి.సి. నాయకు లు నక్కా మహేష్, బాస్ తంబాలపల్లి అధ్యక్షులు రామచంద్ర, మాల మహానాడు మండల అధ్యక్షులు నరసింహులు, బాస్ మండల ఉపాధ్యక్షులు రామంజి, తంబా లపల్లి నియోజకవర్గం ప్రచార కార్యదర్శి కొగర మాధవ, కొగర వెంకటేష్,గంగాద్రి, సబ్జీ ,మనీ,మధు, మల్లెల నరేంద్ర, నవీన్, మరవపల్లి వెంకటేష్, మనీ ప్రకాశ్ రెడ్డి, వెంకీ రాంబాబు, గోవిందు ,ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో తంబల్లపల్లి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జి దుమ్ము చిన్న,భవాని వెంకటేష్,పలక రవి, చౌదప్ప, గట్టు రమణ, జేకే శ్రీనివాసులు, గణపతి, లక్ష్మన్న, ఉత్తన్న, గంగులప్ప, నరసింహులు, శ్రీనివాసులు, రఘు, రెడ్డిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డు కార్డులను రెన్యువల్స్ చేసుకోండి

**బి. కొత్తకోట, డిసెంబర్ 6**

**ప్రభాతవార్త :**



భవన నిర్మాణ కార్మికుల సంక్షే మ బోర్డు నందు, 2009 సంవత్సర ము నుండి నమోదు చేసుకుని, గుర్తింపు కార్డులు పొందిన కార్పెంటర్స్ ఐదు సం వత్సరాల రెన్యువల్ రుసుమును చెల్లించి తమ కార్డులను రెన్యువల్ చేసుకోవాలని కార్పెంటర్స్ యూనియన్ సమితి అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు కే. బాలకృష్ణ, ఎస్.సలీం భాషలు విజ్ఞప్తి చేశారు. స్థానిక పిటిఎం రోడ్డు నందు కార్పెంటర్స్ యూ నియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు నిధులను వాడుకొని, భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చే ఆర్థిక సాయం నిలిపివేసిందని, వీటి అమలు కొరకు ఏఐటియూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేస్తున్నదని, అలాగే న్యాయపోరాటం కూడా చేస్తున్నదని కనుక రాష్ట్ర ప్రభుత్వం ఆరు నూరైనా కచ్చితంగా సంక్షేమ చట్టాన్ని అమలు జర పక తప్పదని అన్నారు. సంక్షేమ ఫలాలు అందాలంటే కార్మికులందరూ తప్పని సరిగా తమ వాటా రుసుమును చెల్లించి రెన్యువల్ చేసుకొని ఉండాలని కోరారు. లేకపోతే అర్హులు కాదని భవననిర్మాణ కార్మికులందరూ రెన్యూ వల్స్ చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్. తంబ య్యశెట్టి, ఎస్.గఫూర్ బి.కుమార్, జే.బాబాజాన్, కే.శ్రీనివాసులు, పి.మస్తాన్ ఖాన్, కార్యింగ్ ప్రసాద్,పి. ఖలీల్, సి.కుమార్ రెడ్డి, నాగరాజు, నాగిరెడ్డి, కరీం, ఎస్.బావా జాన్, గంగాధర, పి.హుస్సేన్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళి

**ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 6**

**ప్రభాతవార్త :**



డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌గారి 66 వ వర్ధం తి సందర్భంగా ఏపీ రాష్ట్ర మాల మహానాడు జా కట విజయశేఖర్ వర్గం కడప జిల్లా అధ్యక్షుడు జేస్తాది భాస్కర్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులోని మైదుకూరురోడ్డు నందున్న అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జేష్ఠది భాస్కర్ మాట్లాడుతూ ఈ దేశా నికి దిశ, దశ కల్పించిన మహోన్నతుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కా ర్యక్రమంలో మాలమహాసేన రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గూడెమ్ చెరువు సంపత్ కుమా ర్, జిల్లా మహిళ అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి, తాలూకా అధ్యక్షులు జేష్ఠది మధు, మండలం అధ్యక్షులు పవన్, పట్టణ అధ్యక్షులు స్వరూప్, శివ,సమూయేలు, సన్న, ఎమ్మార్పీఎస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి..

**కడప ఏడురోడ్లు, డిసెంబరు 6,**

**ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొర్ల శ్రీనివాసులు ఆధ్వ ర్యంలో అంబేద్కర్ 66వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మల్లెం విజయభాస్కర్ హాజరయ్యారు. మొదటగా ఆర్టీసీ బస్టాండు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నీలి శ్రీని వాసరావు మాట్లాడుతూ అంబేద్కర్ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారన్నారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మల్లెం విజయభాస్కర్ మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, భారత దేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తంగా చేశా రన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు జోడు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌గౌడ్, నగర ఉపా ధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కుళాయప్ప, జిల్లా మహి ళా అధ్యక్షురాలు శ్యామలాదేవి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు, జిల్లా కార్యదర్శి సూర్యుడు, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు ఆనంద్, బీసీ నగర అధ్యక్షులు గోపాలకృష్ణ, నగర కార్యదర్శి లోకేశ్వరి, అరుణ, గౌరి, ప్రసాద్, ఆసిఫ్‌ఖాన్, జయమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

## దళితుల, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**సమతాసైనికదళ్ మండల అధ్యక్షుడు చల్లా సురేంద్ర**

**నందలూరు, డిసెంబరు 6**

**ప్రభాతవార్త**



డాక్టర్ భారతరత్న బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా నందలూరు మండల సమతాసైనికదళ్ కమిటి ఆధ్వ ర్యంలో నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతి పరిధిలోని అరవపల్లె జిల్లా పరిషత్ క్రీడా మైదానం ప్రాంగణంలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాల ఆవరణంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. అనంతరం సమతాసైనికదళ్ మండల అధ్యక్షుడు చల్లా సురేంద్ర మాట్లాడుతూ దళితుల, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల, ఉర్దూ పాఠశాల లో ఉన్న సుమారు 100 మంది విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో నందలూరు గ్రామ సర్పంచ్ మోడపోతుల రాము, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి శివరామకృష్ణదేవర, సమతాసైనికదళ్ మండల ఉపాధ్యక్షుడు జంపయ్య, కోశాధికారి కిరణ్, కార్యదర్శులు గుండు ప్రవీణ్‌కుమార్, దుర్గాప్రసా ద్, శ్రీకాంత్, ప్రవీణ్, స్వర్ణాంధ్ర మదర్‌ల్యాండ్ స్కౌట్‌గ్రూపు మాస్టర్ వేపగుంట సామ్రాజ్, సురేష్, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు రామతులశమ్మ, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలి

**బద్వేలు రూరల్, డిసెంబరు 06 ప్రభాతవార్త :**

ఈ నెల 9వ తారీఖున ఎన్జీవో హోంలో జరిగే సర్వసభ్య సమావేశానికి గౌరవ సభ్యులు, మండల స్థాయి అధికారులు హాజరుకావాలని మండల అభివృద్ధి అధికారి రామకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పథకాలతో పాటూ, గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం మరియు ఇతర అంశాలపై సమీక్షించుటకు జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, మండల వైసీపీ నాయకులు పాల్గొనాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## బ్లాక్ డే నిరసన ర్యాలీ నిర్వహించిన ముస్లిం సోదరులు

**కడప ఏడురోడ్లు, డిసెంబరు 6, ప్రభాతవార్త:**



బాబ్రీ మసీదు 400 ఏళ్ల చారిత్రాత్మక కట్టడాన్ని కూల్చి మూడు దశాబ్దాలవుతున్నదని అందుకు నిరసనగా మంగళవారం ముస్లిం సోదరులు నగరంలో శాంతియుత ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మతోన్మాధులు రాజకీయంగా బలపడేందుకు హిందూ ముస్లింల ఐక్యతను దెబ్బతీయాలని చారిత్రాత్మక కట్టడాన్ని కూల్చారన్నారని సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ అన్నారు. కూల్చివేతతో భారతీయుల ఐక్యతను విడదీయలేరన్నారు. విభజించి పాలించు అంగ్లేయుల కుయుక్తులను నేటికి వారి పాదాలు నాకిన వారు పాటిస్తూ దేశంలో విధ్వంసాలను సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం శాంతి ర్యాలీ నిర్వహించి మా మనోవేదనను ప్రకటిస్తుంటామన్నారు.

## అంగరంగ వైభవంగా ఉరుసు మహోత్సవం

**కడప ఏడురోడ్లు, డిసెంబరు 6, ప్రభాతవార్త:**



స్థానిక రవీంద్రనగర్‌లో వెలసిన శ్రీ అలలీ మురాద్ సాహెబ్ దర్గా 134వ ఉరుసు ఉత్సవాలు కడప పట్టణలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఉరుసు సందర్భంగా దర్గా పీఠాధిపతి ముతవల్లి హఫీజ్ తాహిరుల్లాఖాద్రి ఇంటి నుంచి పూల చాందిని మేళ తాళాలతో, డప్పులతో, పకీర్ల అబ్బురపరిచే విన్యాసాల మధ్య వందల మంది భక్తుల మధ్య పాత బస్టాండు నుంచి ఏడురోడ్ల కూడలి మీదుగా రవీంద్రనగర్‌లో వెలసిన శ్రీఅలీ మురాద్ సాహెబ్ దర్గా వద్దకు ఈ పూల చాందిని చేరుకుంది. అనంతరం పఉూల చాందిని దర్గా పీఠాధిపతి ముతవల్లి హఫీస్ తాహిరుల్లా ఖాద్రి దర్గాలోని స్వామి వారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో డా.వసీంపీర్, కార్పొరేటర్ జమాల్‌వల్లీ, సిరాజుద్దీన్ బుఖారి ఖాద్రి జిల్లాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డా.బీఆర్ అంబేద్కర్ ఆశయాలు చిరస్మరణీయం

**తంబళ్లపల్లె, డిసెంబరు 6, ప్రభాతవార్త:**



దేశానికి రాజ్యాంగం ప్రసాదించిన డా.బీఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాల ఆశాజ్యోతి చిరస్మరణీయంగా నిలిచారని ఎమ్మార్పీఎస్ తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేటా మల్లికార్జున, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు భాస్కర్‌లు కొనియాడారు. మంగళవారం అంబేద్కర్ 66వ వర్ధంతి కార్యక్రమం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ నాడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో దళితులు, వెనకబడిన తరగతులు, అణగారిన వర్గాలకు చేసిన రిజర్వేషన్ల పుణ్యఫలమే నేడు సమాజంలో తలెత్తుకొని జీవిస్తున్నట్లు చెప్పారు. తంబళ్లపల్లె ఫోర్డ్ సంస్థ కార్యాలయంలో ప్రతినిధి నరసింహులు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగదా అంబేద్కర్ దేశానికి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చేసిన సేవలను పాటల రూపంలో కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మొగిలీశ్వరయ్య, ఫోర్డ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**జమ్మలమడుగు, డిసెంబరు 6, ప్రభాతవార్త:**



రాజ్యాంగ సృష్టికర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రత్న డా.బీఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మంగళవారం జమ్మలమడుగు పాత బస్టాండు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహా నికి బీజేపీ నాయకులు మేకల ఆంజనేయులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించి భారత దేశానికి దిశా నిర్దేశం చూపించారని అంబేద్కర్‌ను కొనియా డారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చిన్నా, రామచంద్రారెడ్డి, రాంమోహన్, మునిస్వామి, సలీం, పెద్దలయ్య, ఎస్సీ, ఎస్టీ నాయకులు మేసా గోపాల్, ఎంఆర్‌పీఎస్ నాయకులు మెరుగు సుబ్బరాయుడు, తులసి, రాజమోహన్ పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి డా.బీఆర్ అంబేద్కర్

**జమ్మలమడుగు, డిసెంబరు 6, ప్రభాతవార్త:**



అణగారిన వర్గాల ఆశాజ్యోతి, బడుగు, బలహీన వర్గాల దళితుల ముద్దుబిడ్డ డా.బీఆర్ అంబేద్కర్ అని సమ సమాజ సమితి వ్యవస్థాపకులు పాలజీ చిన్న వెంకట స్వామి, జమ్మలమడుగు నియోజకవర్గ సమితి సైనికులు అధ్యక్షులు గడ్డం ఓబులేసులు కొనియాడారు. ఈ సందర్భంగా వారు మంగళవారం అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబే ద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు రాజారావు, కుందవరం (సువార్త, చిన్న కొమెర్ల) కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ ఛైర్మన్ మాయలూరి సూరిబాబు, గడికోట నూర్‌బాషా, బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులుఐన మర్రి ప్రకాశం, కోశాధికారి వీరు చంద్రకుమార్ (పాపోడు), సామేల్, ప్రభుదాస్, వాలంటీర్ నవీన్ కార్తీక్, గిరి, దేశిరెడ్డి, గురివిరెడ్డి, పొన్నంపల్లి ఆంజనేయులు, రమణయ్య తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు ండగా ఉండేది తెదేపానే

**కమలాపురం, డిసెంబరు 6, ప్రభాతవార్త:**

జగన్ పాలనలో రాష్ట్రంలోని బీసీలపై వైసీపీ నాయకుల దాడులు మితిమీరుతున్నాయి. జగన్ ప్రభుత్వం ఒక పక్క బీసీ గర్జన అంటూనే మరో పక్క బీసీలపై దాడులకు తెగబడుతున్నారని రామచంద్ర యాదవ్ ఇంటిపై దాడి చేస్తుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహించగడం సిగ్గుచేటని టీడీపీ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు శంకర్ యాదవ్, టీడీపీ నాయకులు గండి వేణుగోపాల్ యాదవ్, నాగసుబ్బన్న యాదవ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తలు, రౌడీ మూకలు దాడి చేసి ఇంటిని ధ్వంసం చేశారని గత మూడున్నరేళ్లలో జగన్ పాలనలో 26 మంది బీసీలు హత్యలు గావించబడ్డారన్నారు. జగన్ ప్రభుత్వం బీసీలకు అండగా ఉంటుందని ప్రజల ముందు బూటకపు నాటకం ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని దాడులు చేసినా, ఎన్ని విధ్వంసాలు చేసినా ఎవరూ భయపడరని తెలిపారు.

## అంబేద్కర్‌కు న్యాయవాదుల ఘన నివాళి

**కడప లీగల్, డిసెంబరు 6, ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప రాజనీతిజ్ఞుడని దేశంలో ఆయన రచించిన రాజ్యాంగం కీలకంగా ఉందని కడప న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రామలింగారెడ్డి, కార్యదర్శి కెనెడిలు అన్నారు. కడప కోర్టు ఆవరణలో ఉన్న న్యాయవాదుల సంఘం సమావేశ మందిరంలో మంగళవారం డా.బీఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. డా.బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం దేశం నడుస్తోందని ఆయన దేశానికి చేసిన సేవలు మరిచిపోలేనివన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ పేద, బడుగు, బలహీన, దళిత, పీడిత వర్గాల ప్రజలలో అమరజీవిగానే ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, అంబే ద్కర్ మిషన్ అధ్యక్షులు సంపత్‌కుమార్, న్యాయవాదులు వెంకటరెడ్డి, బాలసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిసి గర్జనకు తరలి వెళ్లిన నాయకులు

**పెద్దతిప్ప సముద్రం, డిసెంబర్ 6, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా కొమరోలు మండలం ఎర్రపల్లె గ్రామ సమీపంలో మంగళ వారం రోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎస్.బి.ఎన్.అర్.ఎం.ఎయిడెడ్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న గుత్తి నారాయణరెడ్డి మృతి చెందారు. స్వగ్రామమైన కడప జిల్లా పోరుమామిళ్లకు వెళ్లి స్కార్పియో వాహనంలో వస్తు ప్రైవేటు ట్రావెల్స్ బస్సు,టిప్పర్ లారీ డీ కొట్టడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, సన్నిహితులు తోటి ఉపాధ్యా యులు, విద్యార్థులు తీవ్ర ఆవేదన చెందారు. ఇదే ప్రమాదంలో నారాయణ రెడ్డి భార్యతో పాటు అతని తమ్ముడు శివారెడ్డి ఆయన భార్యవారి పిల్లలు ప్రమా దంలో గాయపడ్డారు. మొత్తం ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా మరో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి.

## స్వాతంత్ర్య సమరయోధుడు డా.బీఆర్.అంబేద్కర్

**కడప వైద్య విభాగం, డిసెంబరు 6, ప్రభాతవార్త:**



ప్రపంచంలో గొప్ప విద్యా పారంగతుడు తెల్లదొరల పాలన నుంచి భారతీయులకు స్వాతంత్ర్య హక్కు, వయోజనులకు ఓటు హక్కు కావాలని, భారత పార్లమెంటు ప్రజాస్వామ్య హక్కుల కోసం రాజ్యాంగ రచన గ్రంథం రచించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి దళిత నాయకుడు ఆమూరి బాలదాసు అన్నారు. ఎన్టీఆర్ సర్కిల్ నందు గల దస్తగిరి బీసీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్టు మాల మహానాడు నాయకులు దేవదానం, టీడీపీ నగర బీసీ సెల్ అధ్యక్షులు కుప్పం మల్లికార్జున, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు జయశేఖర్, బెస్త సారిక సంఘం అధ్యక్షులు యాద గిరి రాంప్రసాద్, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, జిల్లా బీసీ సెల్ ఉపాధ్య క్షులు నాదెళ్ల దస్తగిరి, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి దూదేకుల గగ్గుటూరు నజీర్, ప్రధాన కార్యదర్శి నాజర్ అలీ, పాస్టర్, మాణిక్యం పాల్గొన్నారు.

## అంబేద్కర్ అందరివాడు

**కడప వైద్య విభాగం, డిసెంబరు 6, ప్రభాతవార్త:**



కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద గల డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి తెదేపా నాయకులు పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వీఎస్ అమీర్‌బాబు, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, తెదేపా నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డిలు మాట్లాడుతూ డా.బీఆర్ అంబబేద్కర్ అందరివాడని దళితుల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల మైనార్టీలకు ప్రతి ఒక్కరికి ఆయన రచించిన రాజ్యాంగమే ఒక బైబిల్ ఒక ఖురాన్ గ్రంథం లాంటిదని అన్నారు. కార్యక్రమంలో తెదేపా నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, రాష్ట్ర నాయకులు సుబ్బరాయుడు, సానపురెడ్డి రవిశంకర్‌రెడ్డి, సీఎస్ నాసర్ అలీ, పార్లమెంటు క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు పెనుబాల ప్రేమ్‌కుమార్, 44వ వార్డు ఇన్‌ఛార్జి ఖాజాపీర్ పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్

**కడప వైద్య విభాగం, డిసెంబరు 6, ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ సృష్టికర్త భారత రత్న బాబా సాహెబ్ బీఆర్ అంబబేద్కర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం కడప నగరం ఆర్టీసీ బస్టాండు వద్ద గల అంబే ద్కర్ విగ్రహానికి ఏపీ దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో దళిత మిత్ర యువసేన రాష్ట్ర అధ్యక్షులు ఎం.ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటరమణ, ఏపీ దళిత మిత్ర సంఘం కడప జిల్లా అధ్యక్షుడు పి.మనోహర్, జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు, రాజేష్ పాల్గొన్నారు.

## గోల్డెన్ హ్యూమానిటీ జాతీయ అవార్డు అందుకున్న తాహీర్

**కడప వైద్య విభాగం, డిసెంబరు 6, ప్రభాతవార్త:**




కడప నగరంలోని మారుతీనగర్‌లో ఉన్న జన వికాస్ సేవా సమితి సంస్థకు మహారాష్ట్ర ముంబైలో ఉన్న ఫైవ్‌స్టార్ హోటల్ పెనిసుల గ్రాండ్ వెస్ట్ అంథేరిలో జరిగిన కార్యక్రమంలో హిందీ సినీ నటీ నటుల చేతుల మీదుగా గోల్డెన్ హ్యూమానిటీ జాతీయ అవార్డును జన వికాస్ రాష్ట్ర అధ్యక్షుడు డా.తాహీర్ అందుకున్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జాతీయ రహదారులు రవాణా శాఖ జయరాం గడ్కరీ నటీనటులు నిఖిత రవాల్, అరుణ్ బక్షీ, మీనాక్షి దీక్షిత్, సిమ్రాన్ అహూజా, పాయల్ ఘోష్ తదితరులు పాల్గొన్నారు. తహీర్ మాట్లాడుతూ హోప్ మిర్ర్ ఫౌండేషన్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనవికాస్ ప్రతినిధులు షేక్ ఆయూబ్, వాలేపు శివ, అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్ తనిఖీ

**ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 6, ప్రభాతవార్త:**



ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్‌ను మంగళవారం నూతనంగా వచ్చిన గుంతకల్లు ప్రభుత్వ రైల్వే ఎస్పీ కె.చౌడేశ్వరి ఆదేశాల మేరకు ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్‌లో ఉన్న జీఆర్‌పీ పోలీసు వారు దిశ యాప్ గురించి స్త్రీలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఎస్సై రవిచంద్ర, డబ్ల్యూపీసీ పార్వతి, హెచ్‌సీ రాజారామిరెడ్డి, మరియు ఎర్రగుంట్ల జీఆర్‌పీ సిబ్బంది పాల్గొన్నారు. దిశ యాప్ గురించి 8 మందిని ఆరా తీయగా 6 మంది యాప్ డౌన్‌లోడ్ చేసుకొని ఉన్నారు. యాప్ విషయంలో ప్రజలతో బాగా స్పందన వచ్చిందని తెలిపారు. 600 మందికి దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు.

## హక్కుల ప్రధాత డా.బీఆర్ అంబేద్కర్

**జమ్మలమడుగు, డిసెంబరు 6, ప్రభాతవార్త:**

బడుగు బలహీన వర్గాల, దళితుల ముద్దుబిడ్డ ప్రపంచ మేధావి, భారత రత్న అణగారిన వర్గాల ఆశాజ్యోతి డా.బీఆర్ అంబేద్కర్ అని జమ్మలమడుగు నియోజకవర్గ సమితి సైనికులు గడ్డం ఓబులేసు అన్నారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాజారావు, సూరిబాబు, గండికోట నూర్‌బాషా, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**జమ్మలమడుగు, డిసెంబరు 6, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు తెదేపా కార్యాలయంలో డా.బీఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జంబాపురం రమణారెడ్డి, కొండయ్య యాదవ్, మల్లికార్జున, జయచంద్ర, నెల్సన్‌కుమార్, ఫిలీప్, ఐజయ్య, హరి, గైబు, మద్దిలేటి, చెన్నయ్య, ప్రభాకర్, రాజు, శశి, చెన్నయ్య, డేవిడ్, విజయభాస్కర్, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసి గర్జనకు తరలి వెళ్లిన నాయకులు

**పెద్దతిప్ప సముద్రం, డిసెంబర్ 6, ప్రభాతవార్త**



ఈనెల 7వ తేదీన బుధవారం రోజున విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియంలో జరిగే సమావేశానికి పిటిఎం మండలం నుంచి బీసీ నాయకులు. ప్రజా ప్రతినిధులు. సోదరులు కలిసి మండల కేంద్రమైన పిటిఎం నుంచి మంగళ వారం బస్సును ఏర్పాటు చేసుకుని తరలి వెళ్లారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆదేశాల తో ఆయన పిలుపు మేరకు విజయవాడలో జరిగే బీసీ మహా గర్జన సమావేశానికి హాజరయ్యేందుకు వెళుతున్నామని స్థానిక ఎంపీపీ జి.మహమ్మద్ తెలిపారు. బీసీ ప్రజా ప్రతినిధులతో పాటు బీసీ నాయకులు కలిసికట్టుగా ఇక్కడ నుంచి తరలి వెళ్తున్నామని తెలిపారు. ఎంపీపీ మహమ్మద్ తో పాటు బి కొత్తకోట జడ్పిటిసి రామచంద్ర యాదవ్.సర్పంచులు భాస్కర్ నాయుడు. శ్రీదేవి రామకృష్ణ. జక్కల రామాంజులు. ఎంపీటీసీలు ఉత్తన్న. కేశవ.సుబ్రమణ్యం. స్కూల్ కమిటీ చైర్మన్ మహబూబ్ బాషా. మహేష్. నిలువురాతి పల్లి రామచంద్ర. మండలంలోని బీసీ నాయకులు జయహో బిసి గర్జన అంటూ నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు.

## పాదయాత్రకు మద్దతు ఇవ్వండి : సిపిఐ

**ప్రొద్దుటూరు డిసెంబర్ 6, ప్రభాతవార్త**



డిసెంబర్ 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు కన్నె తీర్థం నుండి కలెక్టరేట్ వరకు జర సిపిఐ ఆధ్వర్యంలో జరిగే అఖిలపక్ష పాదయాత్రకు ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు మేధావులు కదిలి రావాలని ప్రొద్దు టూరు అఖిలపక్ష పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం ముక్తియార్ నివాసంలో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో టిడిపి, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, జనసేన పలువురు అఖిలపక్ష నేతలు మాట్లాడారు. ఈ సందర్భంగా ముక్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉక్కు ఫ్యాక్టరీకి శిలాఫలకం వేసి మూడు సంవత్సరా లయినప్పటికీ అతి గతి లేదని ఉక్కు ఫ్యాక్టరీ పై చిత్తశుద్ధి లేదని, కడప జిల్లాలో ఎంపీగా,ఎమ్మెల్యేగా గెలిచిఅధికారం పొంది కడప జిల్లాకు ఎటువంటి మేలు చేయలేదన్నారు. కావున ఉక్కు ఫ్యాక్టరీ కొరకు చేస్తున్న పాదయాత్రకు ప్రజలు విద్యార్థులు ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలపాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామయ్య ,టిడిపి పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, విరసం మాజీ సభ్యురాలు వరలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు ఇంచార్జ్ పిఎండి నజీర్, రచయిత జింక సుబ్రహ్మణ్యం, జమాతీ ఇస్లామి హింద్ షేక్ సలీం పాల్గొన్నారు.

## హుండీ లెక్కింపు

**ప్రొద్దుటూరు అర్బన్ డిసెంబర్ 6, ప్రభాతవార్త**



స్థానిక బొల్లవరంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీని మంగళవారం లెక్కింపు చేయగా 4,31,371 రూపాయలు ఆదాయం వచ్చినది. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోన ప్రభాకర్ రెడ్డి, ఈవోలు రామచంద్రా చార్యులు, జగన్మోహన్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్ రెడ్డి, కెవిచలపతి, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

## ఓటు నమోదుపై అవగాహన

**చాపాడు డిసెంబర్ 6, ప్రభాతవార్త**



18 సంవత్సరాల వయసు నిండిన యువతి యువకులు ఓటు నమోదుపై అవగాహన కలిగి ఉండాలని చాపాడు తహసిల్దార్ జె ఎస్ సుభాని తెలిపారు. స్థానిక సిబిఐటి ఇంజనీరింగ్ కళాశాల యందు ఓటు నమోదు పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయసు నిండిన యువత ఫారం 6 ద్వారా జనవరి 1. ఏప్రిల్ 1.జూలై 1. అక్టోబర్ 1వ తేదీలలో ఆన్లైన్ ద్వారా గాని. ఆఫ్లైన్ ద్వారా గాని నమోదు చేసు కొని సంబంధిత అధికారులకు ఫారాలను అందజేయవచ్చు అన్నారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి. రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్. రెవెన్యూ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫలించని సజ్జల వ్యూహం : టిడిపి

**చాపాడు డిసెంబర్ 6, ప్రభాతవార్త**



నిన్న కర్నూల్‌లో జరిగిన సీమ గర్జన లో సజ్జల వ్యూహం ఫలించలేదని తెలుగు దేశం పార్టీ కడప పార్లమెంటరీ అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి ఎద్దేవా చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పర్యటనకు దీటుగా బల ప్రదర్శన నిరూపించుకోవాలను కున్నప్పటి కీకేవలం 20,000 మందితోనేసీమ గర్జన ముగిసింది అన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి రాయలసీమలో పరిశ్రమలు. ప్రాజెక్టులు కోసం నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు.

## బి.కొత్తకోటలో ఇదేం ఖర్మ కార్యక్రమం

**బి.కొత్తకోట డిసెంబర్ 7, ప్రభాతవార్త**



బి.కొత్తకోట నగరపంచాయతిలో తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే జి శంకర్ యాదవ్ ఆదేశాలు మేరకు స్థానిక. నగరపంచాయతి లోని కరెంట్ కాలనీ, హడ్కోకాలని, పంచాయతి వీధి లో ఇదేమి కర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం టిడిపి అసెంబ్లీ పోల్ కో ఆర్డినెటర్ కుడుము శ్రీనివాసులు, మండల టిడిపి అధ్యక్షుడు నారాయణ స్వామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సమస్యలపైన, విద్యుత్ చార్జీల పెంపు, దాడులు, భూకబ్జాలు, రోడ్ల సమస్యలు, అవినీతి, నిధులు దుర్విని యోగం, మహిళలకు రక్షణ లేకపోవడం , అనేక సమస్యలు గురించి ప్రజలకు వివరించి వారి వద్ద ఈ ప్రభుత్వం తీరు గురించి సమాచారం సేకరించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం బతికి బట్ట కట్టాలంటే చంద్ర బాబు ముఖ్యమంత్రి చేయడమే మన అందరి లక్ష్యం అనితెలిపారు. ఈ కార్యక్రమం లో మండల టిడిపి ప్రధానకార్యదర్శి దేవరింటి కుమార్ , టిడిపి పట్టణ ప్రెసిడెం ట్ బంగారు వెంకటరమణ, రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి మస్తాన్ , సుకుమార్ , షమీఉల్లా , రియాజ్ అల్లి, శిల్పా అంజి, మస్తాన్, కనకంటి ప్రసాద్, బీరంగి ఆనం ద్, చాకనా రాజా, దేవుడు నాగరాజు, రంజిత్ కుమార్, గట్టు భాస్కర్ రెడ్డి, ఉసేన్ ఖాన్, నారాయణ, నరసింహులు, ఎక్స్ ఎంపిటిసి రమణారెడ్డి, గోపి, బండి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్

**ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 6, ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబాసాహెబ్ డా.బీఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ (షెడ్యూ ల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం) ఆధ్వర్యంలో ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రగుడి చంద్రబాబు మాట్లాడుతూ భారతదేశానికి దిశా దశ నిర్దేశించిన రాజ్యాంగ రూపకర్త డా.బీఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అనగారిన అగ్రవర్ణాల జీవితాలను మార్చిన మహాను భావుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శి నాగులారపు యోహోషువ, జిల్లా లేబర్ వింగ్ ప్రెసిడెంట్ అగిలి సురేష్, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు జల్లి ఓబులేసు, ప్రొదుటూరు మండల గౌరవ అధ్యక్షులు ఎ.పురుషోత్తం, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పందిటి వినోద్, దళిత నాయకులు శ్రీపతి, మనోహర్, రాంబాబు, మేకల అరుణ్‌కుమార్, మేకల హర్ష, రవిలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు

**కమలాపురం, డిసెంబర్ 6, ప్రభాతవార్త**



మంగళవారం టిడిపి రాష్ట్ర ఉపా ధ్యక్షులు కమలాపురం నియోజక వర్గ ఇన్చార్జ్ పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు దళితుల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి పాటుపడిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా టీడీపీ కమలాపురం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుల్లగూర శ్రీనివాసులు నియోజకవర్గ ఎస్సీ సెల్ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో కమలాపురం క్రాస్ రోడ్డులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధిచేసి గజమాల వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం కోసం సమాజంలో ఎస్సీ ఎస్టీల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్క దళితునికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుల్లగూర శ్రీనివాసులు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సీమోన్, జిల్లాఎస్సీ సెల్ కార్యనిర్వాహ కార్య దర్శి కొండాల చెన్నయ్య, ఉపాధ్యక్షులు మెరిన్ జిమ్ ప్రసాద్,ఐటీడీపి నరసింహ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాం ప్రసాద్, జిల్లా కార్యదర్శి చెంగ్రాయుడు, 6 మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులు రాంబాబు, వెంకటసుబ్బయ్య, సురేషు పాల్గొన్నారు

## ప్రొద్దుటూరులో జిల్లాస్థాయి రగ్బీ ఎంపికలు

**ప్రొద్దుటూరు డిసెంబర్ 6, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పట్టణంలోని అనిబిసెంట్ మున్సిపల్ క్రీడా మైదానంలో జిల్లా స్థాయి 14,17 సంవత్సరముల లోపుగా ఉన్న బాలబాలికల ఎంపికలను మంగళవారం సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చల్లా రాజగోపాల్ ప్రారంభించారు. ఈ ఎంపికలలో కడప అన్నమయ్య జిల్లాల నుండి దాదాపు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు 14 సంవత్సరాల విభాగంలో 24 మంది క్రీడాకారులు 17 సంవత్సరాల విభాగంలో 24 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఎంపికల నిర్వహణ అధికారులు వివి శివారెడ్డి గణేష్ అనిల్ రాజసింహ ప్రసాదరెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఓబయ్య రాఘవ రమణి కమల మమ్ముల దేవేంద్ర పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు వెళ్లనున్నట్లు తెలిపారు అనంతరం హాజరైన క్రీడాకారులకు సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు చల్ల రాజగోపాల్ భోజన సదుపాయాన్ని కల్పించారు. పెద్ద మనసుతో భోజన సదుపాయం కల్పించిన చెల్లా రాజగోపాల్‌ను వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేదర్కర్‌కు నివాళి

**ప్రొద్దుటూరు డిసెంబర్ 6, ప్రభాతవార్త**



భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని ఆయన విగ్రహానికి మాల మహానాడు కారం శివాజీ వర్గం ఆధ్వర్యంలో మంగళవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కానాల రంగన్న, జిల్లా అధ్యక్షులు శ్రీకాళ ప్రవీణ్, ఉపాధ్యక్షులు కాణాల సామెల్ మాజీ ఎంపీటీసీ సత్యం నియోజకవర్గం స్థాయి మాల మహానాడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటిన ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు డిసెంబర్ 6, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పట్టణం శ్రీనివాస నగర్‌కు చెందిన చిన్నారి షహనాజ్ కు బోన్ క్యాన్సర్ వల్ల వైద్యులు కుడిచేతిని తీసివేసి శాస్త్ర చికిత్స చేశారన్న విషయాన్ని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన ఎమ్మెల్యే రాచమల్లు చిన్నారి షహనాజ్ కు ఐదు లక్షల విలువచేసే బాండ్ ను మంగళవారం అందించి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారి షహనాజ్ తల్లి మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు మంగళవారం తమ కుటుంబానికి 5 లక్షల విలువచేసే బ్యాంకు బాండును అందజేయడం సంతోషంగా ఉందన్నారు. బోన్ క్యాన్సర్ వల్ల తమ కూతురు కు కర్నూలు ఒమేగా హాస్పిటల్ లో వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్ర చికిత్స చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి మా కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్లు రాగుల శాంతి జిలాని సత్యం వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు వైసిపి మహిళ పట్టణ అధ్యక్షురాలు కోనేటి సునంద మహిళా నేతలు పార్వతి కళావతి పద్మ పాల్గొన్నారు.

## పని ఒత్తిడి తగ్గించకుంటే ఆందోళనలు

**ముద్దనూరు డిసెంబర్ 7, ప్రభాతవార్త**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్ల పై, కక్ష సాధింపు ధోరణిలో పని భారం పెంచి, ఒత్తిడికి గురి చేయడం జరుగుతోందని, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాంద్ బాషా పేర్కొన్నారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని, ఇక్కడి ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ముద్దనూరు మండల శాఖ తో కలిసి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లపై పెంచిన పని ఒత్తిడి కి నిరసనగా, ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఆందోళన కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ఫేస్ అటెండెన్స్ విధానాన్ని రద్దు చేయాలని, 15వేల రూపాయల వేతనానికి జీవో జారీ చేయాలని డిమాండ్ల పైన ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ముద్దనూరు మండల శాఖ పాల్గొనడం జరిగింద.

## డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి

**ముద్దనూరు డిసెంబర్ 7, ప్రభాతవార్త**



ముద్దనూరు పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి వేడుక ఘనంగా జరిగింది. డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించడం జరిగింది. ముద్దనూరు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు రామారెడ్డి మదన్మోహన్‌రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ ఆశయాల సాధకు కృషి

**పెద్దతిప్ప సముద్రం, డిసెంబర్ 6, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన పిటిఎంలో స్థానిక బస్టాండు కూడలి వద్ద మంగళవారం రోజున భారత రాజ్యాంగ నిర్మాత దళిత బల హీన వర్గాల ఆశాజ్యోతి మహానేత డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ 66వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ అధ్య క్షులు కే.వీ రమణ. స్థానిక సర్పంచ్ తమక శంకర్.నియోజకవర్గ బాస్ అధ్య క్షులు రామచంద్ర. ఎంఈఓ నారాయణ. ఏఎస్ఐ గోపాల్ నాయక్ పాల్గొన్నారు. డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జై భీమ్ జై జై భీమ్ జై శివన్న జై భారతీయ అంబేద్కర్ సేన అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో బాస్ నాయకులు దేవప్పకోట నరసింహులు. పులికల్లు నరసింహులు గంగన్న. సదుం నాగరాజు.పిటిఎంరవి. బాస్ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ. కదిరప్ప.టైలర్ రమణ. బాస్ కుటుంబ పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



చిట్వేలి, డిసెంబరు 6

ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత, స్వాతంత్ర భారత మొదటి న్యాయ శాఖ మంత్రి డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను మంగళవారం చిట్వేలి మండలంలో ఘ నంగా నిర్వహించారు. ఈ మేరకు మానవ హక్కుల పరిరక్షణ బాధ్యులు వరుణ్‌కుమాంరాజు, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు మంద నాగేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ ఓబిలి పెంచలయ్యలు తమ యూనియన్ సభ్యులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఆర్థిక, రాజకీయ, సంఘ సంస్కర్త అయిన అంబేద్కర్ అంటరానితనం, కుల నిర్మూలన కోసం చేసిన కృషి ఆమోఘమని అన్నారు. ప్రపంచ దేశాలకు భిన్నంగా ధ్రుడ ఆద్రుడ భారత రాజ్యాంగాన్ని రూపొందించి దేశకీర్తిని ప్రపంచానికి చాటిన బహుముఖ ప్రజ్ఞుడు అని అన్నారు. నేటి రాజకీయ నాయకులు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పరిపాలన సాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలేమార్పురం సర్పంచ్ జి.ఈశ్వరయ్య, సిఐటియు మండల నాయకులు కె.నాని, మండల కెవిపిఎస్ బాధ్యులు నరసింహులు, మండల మానవ హక్కుల బాధ్యులు హరిబాబు, రాము, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎం.విశ్వనాథం, కె.ఈశ్వరయ్య, ఎస్.యానాదయ్య, ఎం.కన్నయ్య, కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం



పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 6ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ స్త్రీ శక్తి భవన్‌లో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో మండలం అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. మండలం అభివృద్ధి పదంలో నడపాలని అధికారులకు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. రెవెన్యూ అధికారులు మండల సర్వసభ్య సమావేశానికి రాకపోవడం వల్ల పలు అనుమానాలకు దారి తీస్తోంది. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ళ అధ్యక్షురాలు తహసీన్, మండల జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపిపిలు సిఎం బాషా, చెన్ను రాజశేఖర్, మండల స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్, ఎంపిటివో నూర్జహాన్, మండల స్థాయి ప్రభుత్వాధికారులు, పంచాయతీ సెక్రటరీలు, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, ఎంపిటిసిలు, వార్డు నెంబర్లు పాల్గొనా న్నరు.

## వైఎస్సార్‌సిపి కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి

రాయచోటి.డిసెంబర్ 06 ప్రభాతవార్త



రాయచోటి పట్టణంలోని వైఎస్సార్ సిపి కార్యాలయంలో మంగళవారం డా.బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సిపి నాయకులు మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగిన ప్రముఖులలో ముఖ్యుడు అంబేద్కర్ అని తెలిపారు. భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసి మనదేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాష, మార్కెట్ కమిటి చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సిపి మదనపల్లి నియోజకవర్గ పరిశీలకులు హబీబుల్లాఖాన్, జిల్లా వ్యవసాయ సలహా మండలిసభ్యుడు దిన్నెపాడు రవి, కొలిమిచాన్‌బాష, ఫయాజ్ అహ్మద్, జాకీర్, గౌస్‌ఖాన్, సుగవాసి ఈశ్వర్‌ప్రసాద్, సుగవాసి శ్యామ్, ఇలియాజ్, మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ అన్వర్‌బాష, జానంరవీ ంద్ర యాదవ్, నవరంగ్ నిస్సార్, వాల్మికి సంఘం జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, అయ్యన్న, కోఆప్షన్‌సభ్యులు అయ్యవారురెడ్డి, ఖాదర్‌వలి, జావీద్ పాల్గొన్నారు.

## రాయచోటిలో 9న మెగా జాబ్‌మేళా : కలెక్టర్

రాయచోటి.డిసెంబర్ 06 ప్రభాతవార్త

ఈ నెల 9వ తేదీన ఉదయం 9 గంటలకు స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో ప్రభుత్వ విప్ శాసన సభ వ్యవహారాల సమన్వయ కర్త, రాయచోటి శాసన సభ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో మెగాజాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుం దని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మెగా జాబ్‌మేళాలో బహుళ జాతి 25 కంపెనీలు పాల్గొనుచున్నాయని వాటి ద్వారా జిల్లలోని నిరుద్యోగ యువతీ యువకలకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శివశంకర్ మరియు నైపు ణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరిక్రిష్ణమాట్లాడుతూ జాబ్‌మేళాలో 25 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనచున్నాయన్నారు. నిరుద్యోగ యువతీ యవకులు విద్యార్హతలు 10వతరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పిజి చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 28 సంవత్సరాలు వయస్సు కలిగిన అభ్యర్థులు అర్హులని విద్యార్హత కలిగిన వారు ఇంటర్వ్యూలకు విద్యార్హత సర్టిఫికేట్ల జిరాక్స్, ఆధార్‌కార్డు, రెండుఫోటోలతో హాజరుకావాలన్నారు.

## ఎన్‌సిసి విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

రాయచోటి టౌన్.డిసెంబర్ 06 ప్రభాతవార్త



రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మంగళవారం 80 మంది ఎన్‌సిసి విద్యార్థులకు యూనిఫాంను అందజేసిన ప్రధానోపాద్యా యులు చంద్రశేఖర్, అనంతరం విద్యార్థు లతో మాట్లాడుతూ విద్యార్థులలో క్రమ శిక్షణ, పట్టుదల పెంపొందించడానికి ఎన్‌సిసి శిక్షణ తోడ్పడుతుందని, ఎన్‌సిసి సర్టిఫికేట్‌లు ఉన్నవారికి విద్య, ఉద్యోగవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకవాలని వారు సూచించారు. కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర క్రమశిక్షణా సంఘం కన్వీనర్ కొండూరు శ్రీనివాసరాజు, ప్రధానోపాద్యా యులు మడితాటి నరసింహారెడ్డి, ఎన్‌సిసి ఆఫీసర్ ఖాదర్‌బాష, ఉపాద్యాయలు, విదా ్యర్థులు పాల్గన్నారు.

## 22, 23న సిఐటియు జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలి

రాయచోటి రూరల్, డిసెంబర్ 6ప్రభాతవార్త:

ఈనెల 22, 23వ తేదీల్లో రాయచోటిలో జరుగుతున్న సిఐటియు అన్నమయ్య జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కన్వీనర్ ఎ. రామాంజులు పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు అన్నమయ్య జిల్లా ప్రథమ మహాసభ కరపత్రాలు ఆశా వర్కర్లతో కలసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఎస్. ఫయాజ్, ఆశా వర్కర్ల యూనియన్ ప్రధాన కార్యదర్శి కె. సునంద, వైస్ ప్రెసిడెంట్ గంగాదేవి, సహాయ కార్యదర్శి రెడ్డిరాణి, కోశాధికారి గీతాంజలి, ప్రసన్న, ఉమాపతి, జ్యోతి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## బీసి గర్జనకు వెళ్లిన నాయకులు

రాయచోటి.డిసెంబర్ 06 ప్రభాతవార్త



రాయచోటి నియోజకవర్గానికి చెందిన బీసి నాయకులు ఈ నెల 7వ తేదీ బుధవారం విజయవాడలో జరగనున్న జయహో బీసి మహాసభకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆద్వర్యంలో రాయచోటి నియోజకవర్గంలోని అన్ని మండలాలో వైఎస్సా ర్‌సిపి బీసి ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు మం గళవారం సాయంత్రం ప్రత్యేక బస్సులు, వాహనాలలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బయలుదేరారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

వేంపల్లె, డిసెంబరు 6,

ప్రభాతవార్త :



వేంపల్లెలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహమ్మద్ షబ్బీర్‌లు అన్నారు. మంగళవారం బిఆర్‌అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక నాలుగురోడ్ల కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి దళిత నాయకులైన యుగంధర్, వెంకటయ్యల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ సేవా సమితి ఛైర్మన్ రామాంజనేయులు, పుల్లయ్య, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ జిల్లా కమిటి సభ్యుడు నాగన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం తన జీవితం చివరి వరకు పోరాటం చేసిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆర్‌వి రమేష్, మండల ఎస్సీ కన్వీనరు వెంకటయ్య, అధికార ప్రతినిధి యుగంధర్, పార్లమెంట్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్, మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, మైనార్టి ప్రధాన కార్యదర్శి మహబూబ్ షరీఫ్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## డా॥ బి.ఆర్.అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం : ఎమ్మెల్యే డా॥ సుధ

బద్వేలు అర్బన్, డిసెంబరు 06

ప్రభాతవార్త :



డా॥ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డా॥ సుధ.

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా॥ బి.ఆర్.అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం అని ఎమ్మెల్యే డా॥ సుధ, అడా ఛైర్మెన్ సింగసాని గురు మోహన్ అన్నారు. డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ సమాజంలో కుల అసమానతలను పోగొట్టేందుకు డా॥ బి.ఆర్.అంబేద్కర్ కృషి చిరస్మరణీయం అన్నారు. రాజ్యాంగంలో బడుగు, బలహీనవర్గాలకు సమాన హక్కులు కల్పించిన ఘనత వారికే దక్కిందన్నారు. నేడు అందరికీ ఓటు హక్కు కల్పించి దేశ సార్వ భౌమాధికారం కాపాడడంలో ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించిన మహనీయుడని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో సగర కార్పోరేషన్ ఛైర్మెన్ గానుగపెంట రమణమ్మ, ఏపి సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందరరామి రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు రాచపూడి సాయికృష్ణ, యర్రగొల్ల గోపాలస్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరామి రెడ్డి, పంగా చెన్నకృష్ణా రెడ్డి, ఎస్సీ సెల్ మానిటరింగ్ కమిటీ మెంబర్ నారాయణ, యద్దారెడ్డి, సింగసాని శివయ్య, పుత్తా శ్రీరాములు, అనిల్ కుమార్ రాజు, బిజ్జం రమణ, బండి చెన్నయ్య, సరిటాల మౌలాలి, వైసీపీ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, కరిముల్లా, భూమిరెడ్డి ఓబుల్ రెడ్డితో పాటు పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## మాతృ, శిశు మరణాలు తగ్గించండి

- డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి

బద్వేలు అర్బన్, డిసెంబరు 06

ప్రభాతవార్త :



మాతృ, శిశు మరణాల సంఖ్య తగ్గించే విధంగా కృషి చేయాలని డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలువురు ఆశా కార్యకర్తలతో పాటు పలువురు వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి మాట్లాడుతూ బద్వేలు ప్రాంతంలో మాతా, శిశువులకు సర్వీస్ అందించి అనుమోల్ ఆర్‌సిహెచ్ అంతర్జాలంలో నమోదు చేసి అప్‌డేట్ చేయాలన్నారు. రొటీన్‌గా చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని, గ్రామాలలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా ప్రజలకు సరైన వైద్యం అందించాలని, మంచంలో ఉన్న వ్యాధిగ్రస్తులకు వైద్యం అందించాలని, గర్భస్థ లింగ నిర్ధారణకు ఎవరైనా ఆడ, మగ అని స్కానింగ్ సెంటర్‌లో తెలియజేస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం డా॥ పి.జ్యోత్స్న మాట్లాడుతూ అనుమానం ఉన్న కుష్టు వ్యాధి, టీబి కేసులను గుర్తించి సకాలంలో వైద్య చికిత్సలు అందించాలని వారు వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, వైద్య సిబ్బంది వెంకటమ్మ, జనార్ధన్, రామయ్య, ఏఎన్‌ఎంలు, సిహెచ్‌వోలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా డా॥ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి

- మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి

బద్వేలు అర్బన్, డిసెంబరు 06

ప్రభాతవార్త :



డా॥ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమీషనర్ కృష్ణా రెడ్డి.

భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమంలో మేనేజర్ పిడతల రవి కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ ముని కుమార్ లు డా॥ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా॥ బి.ఆర్.అంబేద్కర్ కుల, మతాలకు అతీతంగా వారు చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. అనంతరం అనాధ వృద్ధులను ప్రేమ, ఆప్యాయతగా పలుకరిస్తూ మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణా రెడ్డి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వృద్ధులకు ఏదైనా అవసరం అయితే తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, వృద్ధులకు ఎటువంటి ఆటంకం కలగకుండా వారికి అవసరమైన ఏర్పాట్లు చేసి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ అయ్యవారయ్యతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగులకు రాజ్యాంగ పరమైన హక్కులు కల్పించాలి

- రాష్ట్ర అధ్యక్షులు ఓబులేసు

బద్వేలు రూరల్, డిసెంబరు 06 ప్రభాతవార్త :

డా॥ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక నెల్లూరు రోడ్‌లో గల వారి కాంస్య విగ్రహానికి దివ్యాంగుల సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు రఫి ఆధ్వర యంలో పూలమాల వేసి ఘనంగా నివా ళుల ర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వికలాగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు, 13వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ హసాన్, పట్ట ణ అధ్యక్షులు మహమ్మద్ రఫిలు మాట్లాడుతూ భారత దేశ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా ఎన్నో పదవులు డా॥ బి.ఆర్.అంబేద్కర్ అలంకరించి అంటరాని తనం, కుల నిర్మూళన కోసం ఎంతగానో కృషి చేసిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం సభ్యులు మునీంద్ర, ఖాదర్ బాష, కదిరుల్లా, ప్రభాకర్, హుస్సేన్, నాగూర్ బాష, బాబు, శివ శంకర్, వెంకట సుబ్బయ్య, వెంకటసుబ్బయ్య (జగన్) తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

-వైస్ ఎంపిపి యదుబూషణ్‌రెడ్డి

గాలివీడు.డిసెంబర్ 06

ప్రభాతవార్త



విద్యార్థులకు క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు కలదని వైస్ ఎంపిపి మిట్టపల్లి యధుభూషణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన గౌతమ్ పాఠశాల విద్యార్థులను మండల విద్యాశాఖాధికారి చక్రేనాయక్ తో కలసి అభినందించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ షింటో ఇమ్మాన్యుయెల్, ప్రిన్సిపల్ సైజుథామస్ లు మాట్లాడుతూ ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగిన ఆల్ ఇండియా కర్లింగ్ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరచి అండర్-14 విభాగంలో అబుజర్, జగదీష్, లక్ష్మీనరసింహారెడ్డి, అఖిల్‌కుమార్, అండర్-17 విభాగంలో వర్ధన్‌కుమార్‌రెడ్డిలు జాతీయ స్థాయికి ఎంపికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సదర్భంగా వ్యాయామ ఉపాద్యాయుడు శేఖర్ ను అభినందించారు. వీరు డిసెంబర్ 20వ తేదీన జమ్మూ కాశ్మీర్‌లో జరగబోయే ఖేలో ఇండియాకు ఆడనున్నట్లు తెలపారు.

## భవిష్యత్తు మెకానికల్ రంగానిదే

కురబలకోట, డిసెంబర్ 6

ప్రభాతవార్త :



తిరుపతిలోని వాతావరణ సంస్థను సందర్శించిన విద్యార్థులు, అధ్యాపకులు

భవిష్యత్తు మెకానికల్ రంగానిదేనని మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. మిట్స్ కళాశాలకు చెందిన మెకానికల్ విద్యార్థులు తిరుపతిలోని కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన వాతావరణ పరిశోదన సంస్థను సందర్శించారు. అక్కడ ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా విద్యార్థులు, అధ్యాపకులు శాస్త్రవేత్తలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా అక్కడి శాస్త్రవేత్తలు విద్యార్థులతో మాట్లాడుతూ మెకానికల్ రంగంలో విద్యార్థులకు ఉద్యోగం, పరిశోదన అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. ఈ రంగానికే భవిష్యత్తు ఎక్కువగా ఉంటుందన్నారు. డ్రోన్ టెక్నాలజి గురించి విద్యార్థులకు వాటి పనితీరు ఒడిదొడుకులను తెలిపారు. అంతేకాకుండా ఇండస్ట్రియల్ ప్రాజెక్టు నుచేసుకోవడానికి అనుమతి కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ నగేష్, పూజారి రాజేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవకు గుర్తింపుగా సేవారత్న అవార్డు

సంఘమిత్ర అధ్యక్షుడు పెంచలయ్యకు సేవారత్న అవార్డు

బద్వేలు అర్బన్, డిసెంబరు 06 ప్రభాతవార్త



సంఘమిత్ర చిల్డ్రన్ హెల్త్‌కేర్ అండ్ సంఘమిత్ర చిల్డ్రన్స్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు సొద్దల పెంచలయ్య సేవారత్న అవార్డు అందుకున్నారు. 2022 సంవత్సరం ప్రపంచ స్వచ్ఛంద సేవకుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతి ఎస్‌వి యూనివర్సిటీలో శ్రీనివాస ఆడిటోరియం నందు జరిగిన దక్షిణ భారత స్వచ్ఛంద సేవకుల అవార్డుల కార్యక్రమంలో సొద్దల పెంచలయ్యకు సేవారత్న పురస్కారం అవార్డును ఎస్‌వి యూనివర్సిటీ ప్రొఫేసర్ డా॥ జి.పద్మనాభం మరియు డా॥ హసీనా రెడ్డి చేతుల మీదుగా అందుకున్నట్లు వారు తెలియజేశారు. గత 20 సంవత్సరాలుగా బద్వేలు కేంద్రంగా పేదల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తూ వారి సేవలను గుర్తించి ఈ అవార్డు దక్కించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ భారత స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షులు అయ్యల ఈశ్వరయ్య, కేరళ, తమిళనాడు, కర్నాటక, పాండిచ్చేరి, ఆంధ్రా, తెలంగాణ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సొద్దల పెంచలయ్య మాట్లాడుతూ స్వచ్ఛందంగా పేదల కొరకు పనిచేసిన ఏ వ్యక్తి శ్రమ వృధా కాదని, అందుకు నిదర్శనం ఈ అవార్డు తనకు రావడం ఎంతో సంతోషకరం అని, ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలన్నారు. ఈ అవార్డు రావడం తనకు మరింత బాధ్యత పెంచిందని, రాబోవు రోజులలో కూడా పేద ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు శక్తి వంచన లేకుండా చేస్తానని వారన్నారు.

## నిరుపేద దళిత మహిళ భూమిలో చెట్లు నరకడం హేయమైన చర్య

-ఈ ఘోరమైన చర్య తలపెట్టిన దోషులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి

-పౌరహక్కుల సంఘం నేతలు

టి.సుండుపల్లి.డిసెంబర్ 06

ప్రభాతవార్త



నిరుపేద దళిత మహిళ వ్యవసాయ భూమిలో మామిడి చెట్లు నరకడం, కంచె ధ్వసం చేయడం హేయమైన చర్య అని పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పౌరహక్కుల సంఘం నేతలు బాధిత మహిళతో పాటు పోలీస్‌లను కలసి నిరుపేదకు అన్యాయం జరిగే విధంగా ఇంతటి ఘోరమైన చర్య తలపెట్టిన దోషులకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలన్నారు. బుర్రలదిన్నెపల్లి హరిజనవాడకు చెందిన గంగాపురం లక్ష్మీదేవికి సానిపాయి రోడ్డులో కస్తూర్బా పాఠశాల ప్రాంతంలో సర్వే నంబర్ 425-ఎ లో 1.45 వ్యవసాయ భూమి ఉందని అందులో మామిడి చెట్లు పెంచుకుంటూ ఉండేదని ఆ భూమిపై కన్నేసిన రియల్ బకాసురుడు మేడా విజయ్ శేఖర్‌రెడ్డి రియల్‌ఎస్టేట్ కోసం 20 రోజుల క్రితం తన అనుచరుడయిన రఫిక్, సాంబ, బలరామ్‌ను పంపి ఆ భూమిని అమ్మాలని సంప్రదించగా దళిత మహిళ ఆ భూమి తనకు జీవనాధారమని ఎవరికి అమ్మనని చెప్పడంతో వారిని బెదిరించారని ఎలాగయినా భూమిని కబ్జాచేయాలని బెదిరించి కబ్జాచేసేందుకు సభ్యసమాజం తలదించుకునేలా 89కి పైగా చెట్లను నరికి వేయడం ప్రజలకు, పోలీస్‌లకు అందరికి తెలుసుని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు పౌరహక్కుల సంఘం జిల్లా కార్యదర్శి రవిశంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డెయ్య, రా ష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సిపిఎం కార్యవర్గ సభ్యుడు విశ్వనాదనాయక్ పలువురు దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా ఉత్సాహంగా కళా ఉత్సవ్ 2022

రాయచోటి.డిసెంబర్ 06

ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా రాయచోటి డివిజన్ పరిధిలో నేతాజి సర్కిల్ వద్ద గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయం కళా ఉత్సవ్ 2022 పోటీలు ఉల్లాసంగా ఉత్సా హంగా ప్రారంభమ య్యాయి. రాయచోటి ఉప విద్యాధికారిని బి.వరలక్ష్మీ ఆద్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ పోటీలలో డివిజన్ పరిధిలోని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు కళాశాలలో చదువుతున్న 9, 10, 11, 12 తరగతుల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలను మొత్తం పది విభాగాలలో నిర్వహిస్తారు. వాటిలో శాస్త్రీయ సంగీతము, జానపద సంగీతము, డ్రమ్ము, తబలా, కంజీర ఆంధ్రరాష్ట్రానికి చెందిన జానపద నృత్యాలు ఇలా 2డి విజువల్ ఆర్ట్స్, 3డి విజువల్ ఆర్ట్స్ రచయితలు, కవులు, రాజకీయవేత్తలు స్వాతంత్ర్యసమరయోధు లు గురించిన ఏకపాత్రాభినయం పోటీలు మొదలగునవి ఉన్నాయి. గ్రామీణ, గిరిజన నేపధ్యంలో విద్యార్థిని విద్యార్థులు వేసిన జానపద నృత్యాలు ఆహ్లాదకరంగా కళాఉత్సవ్ 2022 పోటీలను శిఖరాగ్రభాగాన నిలిపాయి, మొదట రోజు 46 మంది విద్యార్థిని విద్యార్థులు తమ ప్రదర్శనలు ఇచ్చారు. డివిజన్ స్థాయి కళా ఉత్సవ పోటీలు 7వ తేదీ కూడా కొనసాగనున్నాయి. డివిజన్ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థిన విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలను ఈ నెల 9వ తేదీన రాయచోటిలోని డైట్ విద్యా కేంద్రం నందు నిర్వహించనున్నారు. ఈ పోటీలను ప్రధానోపాద్యాయులు మడితాటి నరసింహారెడ్డి, రెడ్డెన్న. నిర్మల, అని త, గోపాలక్రిష్ణ, ప్రిన్సిపల్ దిలీప్ కుమార్, శ్యామల, శశికళ, పద్మావతి, ఉపాద్యాయులు కొండూరు శ్రీనివాసరాజు, పాలెం రాజా తదితరులు పర్యవేక్షించారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు నివాళులు

ప్రొద్దుటూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త :



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 66 వ వర్ధంతి సందర్భంగా టీడీపీ బిసి సెల్.రాష్ట్ర కార్యదర్యదర్శి సుంకర వేణుగోపాల్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమాజ శ్రేయస్సు కోసం సమ సమాజ స్థాపన కోసం తన జీవితాన్ని భారతదేశానికి అంకితం చేసి భారతీయులకు రాజ్యాంగాన్ని అందించిన నిర్మాత అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి బహుజన నాయకులు పాల్గొన్నారు.

## గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలి

పులివెందుల, డిసెంబరు 6,

ప్రభాతవార్త :



నిర్మాణ పనులను చూస్తున్న వీసీ ప్రభాకర్‌రెడ్డి

నాణ్యతలో రాజీ లేకుండా గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలని శాప్ వీసీ, ఎండీ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పులివెందులలోని ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులను ఆర్అండ్‌బీ ఈఈ సిద్ధారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతకుఎక్కడా రాజీ పడకుండా పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. క్రీడాకారులకు అన్ని వసతులు కల్పించేలా చూడాలన్నారు. ఇక్కడ జరుగుతున్న పనులను మ్యాప్ ద్వారా అధికారులు ఆయనకు వివరించారు. మౌలిక వసతులైన తాగునీరు, మరుగుదొడ్లు, క్రీడాసామాగ్రి ఉంచుకునేందుకు వీలుగా స్థలం, ఇతరత్రా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప స్పోర్ట్స్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ బాషామోదిన్, ఖేలో ఇండోర్ స్టేడియం ఇన్‌ఛార్జి రవికుమార్, ఆర్అండ్‌బీ డీఈ విశ్వనాథరెడ్డి, కాంట్రాక్టరు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంకొండలో సంగమిత్రల చేతివాటానికి అంతే లేదు

గ్రూపులలోని సభ్యుల ఆవేదన

గుర్రంకొండ, డిసెంబర్ 6, ప్రభాతవార్త

గుర్రంకొండ మండలంలో పని చేస్తున్న సంగమిత్రల చేతివాటానికి అంతే లేకుండా పోయిందని గ్రూపులలోని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. లోన్లు తీయాలన్నా, నెలవారీ నగదు పుస్తకాలలో మొత్తాలను నమోదు చేయాలన్నా చేతివాటం లేనిదే పెన్ను ఆడదం లేదని గ్రూపు సభ్యులు అంటున్నారు. మాకు నెలంతా కూలికిపోయి పని చేస్తే రూ.6వేలు లేదా 7వేలు వస్తోంది. అయితే ప్రతి గ్రూపు సభ్యులలో ఒకరు సంగమిత్రలకు అనుకూలంగా వున్నవాళ్ళను పెట్టుకొని వారి ద్వారా లోన్లు తీయాలంటే రూ. 5వేలు నుండీ రూ. 10వేల వరకూ చేతివాటం చూపిస్తూ గ్రూపు సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఈ విషయాన్ని మండలమీట్‌లలో సర్పంచ్‌లు,ఎంపిటిసి పేదపదే లేవనెత్తినా వారి మాటలకు కనీసం విలువకూడా ఇవ్వలేదని పలువురు చర్చించుకొంటున్నారు. గ్రూపులలో సభ్యులుగా వున్నవారు 80శాతం మంది రోజువారి కూలేలే. వారు ఈ లంచం మొత్తాన్ని కట్టాలంటే చాలా ఇబ్బంది పడుతున్నట్లు ప్రభాతవార్త ముందు వెలవెల బోయారు. సంగమిత్రలు ఏమి చెబితే అది గ్రూపు లీదర్లు చేస్తున్నారంటే ఎమనాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంగమిత్రలు ఎలా ఆడమంటే గ్రూపు లీదర్లు అలా ఆడుతున్నారని మేము అంత డబ్బులు ఎక్కడ నుండీ తేవాలని, రెక్కాడందే డొక్కాడడం లేదని సభ్యులు వాపోయారు. సంగమిత్రలు మునుపు రూ. 1500లు తీసుకొన్నప్పుడు మాదిరిగానే ప్రస్తుతం రూ. 10వేలు తీసుకొంటున్నా అదే పరిస్థితిగా వుందని అంటున్నారు. ప్రభుత్వం ఎంత ఇచ్చినా మీరు ఇవ్వాల్సింది మీరు ఇవ్వాలే వాదన తేటతెల్లమవుతుంది. ఉన్నతాధికారులు ఈ ద్వాక్రా గ్రూపులలో జరిగే అవినీతి, అక్రమాలకు చెక్ పెట్టాలని గ్రూపు సభ్యులు కోరుతున్నారు.

## మామిడి దిగుబడికి రైతులు సూచనలు పాటించాలి

ఉద్యాన అధికారి సురేష్

నందలూరు, డిసెంబరు 6

ప్రభాతవార్త



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యానశాఖ అధికారులు

నందలూరు మండలంలోని లేబాక, టంగుటూరు రైతుభరోసా కేంద్రాల పరిధిలో మామిడి రైతులకు రాజంపేట ఉద్యాన అధికారి జి.సురేష్ బాబు పూత, పిందె దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రస్తుత దశలో పూ మొగ్గలు ఉత్తేజపరిచి పూత రావడానికి, ఆడపూల శాతం పెరగడానికి పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు, సూక్ష్మదాతు లోపాల నివారణకు ఫార్ములా 4 లేదా ఆర్కా మ్యాంగో స్పెషల్ 5 గ్రాములు, లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. పూ మొగ్గ దశలో తేనె, మంచు పురుగు, పక్షికన్ను తెగులు ఆశించే అవకాశం అధికంగా ఉన్నందున మోనోక్రోటోపాస్ 1.6 మి.లీ, కార్బండిజం 1 గ్రాము, వేపనూనె 3 మి.గ్రా లీట రు నీటికి కలిపి కాండం, చెట్టు ఆకులు మొత్తం తడిచేలా పిచికారి చేయాలన్నారు. అలాగే బూడిద తెగులు ఆశించిన యెడల నీటిలో కరిగే గంధకం 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. కావున రైతులు ఏవైనా సమస్యలు ఉంటే రైతుభరోసా కేంద్రంలో తెలిపినచో అందుకు సంబంధించిన అధికారులు నివారణ పద్ధతులు తెలుపుతారని ఆయన అన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : పంజం సుకుమార్‌రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 6

ప్రభాతవార్త



ప్రకృతి సేద్యాన్ని పరిశీలిస్తున్న అన్నమయ్య వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ సుకుమార్‌రెడ్డి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వాటన్నింటిని రాష్ట్ర రైతులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నమయ్య జిల్లా రైతు సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం సంబంధిత వ్యవసాయశాఖ సిబ్బందిచే ప్రకృతి వ్యవసాయంపై రాఘవరాజపురంలోని గ్రామాల్లో ఆయన సేంద్రియ వ్యవసాయ పరిశీలించారు. ఈ సందర్భంగా వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సేంద్రియ వ్యవసాయాన్ని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు ఇచ్చేవిధంగా ప్రతిరైతుకు వ్యవసాయాధికారులు తెలియజేయాలని, ప్రతిరైతు స్వచ్ఛందంగా తక్కువ పెట్టుబడితోనే వారి పంటలను రక్షించుకొనేవిధంగా సూచనలు, సలహాలను అందజేయాలన్నారు. ప్రతిరైతు రైతుభరోసా కేంద్రాల వద్ద రైతులకు ఇచ్చే పథకాలన్నింటిని సంబంధిత వ్యవసాయ సిబ్బంది అన్ని రైతులకు తెలియజేయాలని, చీడపీడ రకాలు పంటలను నాశనం చేయకుండా ముందుగానే రైతులకు సూచనలు సలహాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు జడ్‌పిటిసి, పాలెంకోట రత్నమ్మ, వ్యవసాయ మాస్టర్‌ట్రైనర్ సిద్దయ్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులను పరిశీలించిన ఓఎస్డీ

పులివెందుల రూరల్, డిసెంబరు 6,

ప్రభాతవార్త :



పులివెందులలో పాడా నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి మంగళవారం పరిశ్శలించారు. ఈనెలలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించనున్న ప్రాంతాలలో ప్రారంభాలకు వీలుగా ఉన్న కార్యక్రమాలను మున్సిపల్ ఇన్‌ఛారి వైఎస్ మనోహర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులకు వాడుతున్న సిమెంటు ఇటుకల నాణ్యతను పరిశీలించారు.